WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
PRGI: APTEL/26/A2367
జాతీయ తెలుగు దినపత్రిక
www.swarnasagaram.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 79 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 16 ఏప్రిల్ 2026 | వెల : 2-00

## నేటి నుంచి జనగణన



- తొలి దశగా ఇళ్ల జాబితా లిస్టింగ్ స్వీయ గణన
- ప్రతి ఒక్కరూ కచ్చితమైన సమాచారం ఇవ్వాలి
- దేనికీ రుజువులు, పత్రాలు అడగబోము
- ప్రజలే స్వీయ గణనను యాప్‌లో చేయాలి

అమరావతి, స్వర్ణసాగరం

జనాభా గణన--2027 ప్రక్రియ రాష్ట్రంలో గురువారం నుంచి ప్రారంభమవుతుందని రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ జె.నివాస్ తెలిపారు. తొలి దశగా ఇళ్ల జాబితా, ఇళ్ల గణనతోపాటు స్వీయ గణన మొదలవుతుందని చెప్పారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జనాభా గణన--2027 ప్రక్రియకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రజలు తమ వివరాలను స్వయంగా గణన యాప్‌లో నమోదు చేసేందుకు గురువారం నుంచి ఈ నెలాఖరు వరకు అవకాశం కల్పించినట్లు ఆయన చెప్పారు. ఇళ్ల జాబితా, ఇళ్ల గణన మే 1 నుంచి 30వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. స్వీయ గణన అనేది మంచి విధానమని, ప్రజలు తమ వివరాలను సరిగా నమోదు చేశామనే విశ్వాసం పొందుతారన్నారు. స్వీయ గణన - మిగతా3లో

# దక్షిణాదికి ఎలాంటి నష్టం జరగదు



- జనాభాతో సంబంధం లేకుండా లోక్‌సభ సీట్లు 50% పెంపు!
- అన్ని రాష్ట్రాల్లోనూ వర్తింపు
- కూటమి నేతలకు స్పష్టం చేసిన కేంద్ర మంత్రులు
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో పవన్ కల్యాణ్, మాధవ్, పల్లా భేటీ

అమరావతి, స్వర్ణసాగరం

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదని, జనాభా సంఖ్యతో సంబంధం లేకుండా అన్ని రాష్ట్రాల్లో 50 శాతం చొప్పున సీట్లు పెరుగుతాయని కేంద్ర మంత్రులు స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో బుధవారం సాయంత్రం కూటమి పార్టీల నేతల సమావేశం జరిగింది. - మిగతా3లో



## డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన పనిలేదు

- లోక్‌సభలో అన్ని రాష్ట్రాల వాటాను ఏకరీతిగా 50శాతం పెంచనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడి
- అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం: నిర్మలా సీతారామన్

6



## అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

- అమర్‌నాథ్ యాత్రకు ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా లక్షలాది భక్తులు
- ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడుతున్న అధికారులు

## 24ఏళ్లలో మోదీపై ఒక్క అవినీతి మచ్చ లేదు

- టీఎంసీ దోచుకున్న ప్రతి పైసా తిరిగి వసూలు చేస్తాం: అమిత్ షా
- బంగాల్‌లో ఎన్నికల ర్యాలీలో అమిత్ షా
- టీఎంసీ సర్కార్‌పై విమర్శలు
- అధికారంలోకి వచ్చాక గుర్ఖా నేతలపై కేసుల ఉపసంహరించుకోవాలని హామీ



2

## మాతృమూర్తి పేరిట మొక్క నాటాలి

- ఈ 9 పనులు చేస్తామంటూ ప్రతిజ్ఞ తీసుకోవాలి'
- ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి
- నీటి సంరక్షణ, ప్రకృతి వ్యవసాయం నుంచి ఫిట్‌నెస్, సేవ వరకు 9 ప్రతిజ్ఞలు తీసుకోవాలని పిలుపు



## గంగపుత్రులను తరిమేసేందుకు
# సర్కారు కుట్ర



- మత్స్యకారుల పొట్ట కొడుతున్నారు
- జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పూర్తయ్యి రెండేళ్లయినా ఎందుకు అప్పగించలేదు?
- రాష్ట్రంలోని ఫిషింగ్ హార్బర్లన్నీ మత్స్యకారుల హక్కు
- చంద్రబాబు కాదు కదా.. ఆయన తాత కూడా మత్స్యకారులను పంపలేరు
- నిప్పులు చెరిగిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు,మాజీ సీఎం వైఎస్ జగన్

నెల్లూరు/అమరావతి, స్వర్ణసాగరం

'రాష్ట్రంలో మత్స్యకారుల అభ్యున్నతి కోసం గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తే, ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ వారి కడుపుపై తంతోందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. 'ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా, ఎప్పుడూ జరగని విధంగా, చూడని విధంగా రూ.3,800 కోట్లతో 10 ఫిషింగ్ హార్బర్లు, రూ.150 కోట్లతో 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, దాదాపు రూ.16 వేల కోట్లతో 4 పోర్టులు.. మొత్తంగా రూ.20 వేల కోట్లతో ఆ పనులన్నింటికీ శ్రీకారం చుట్టాం. - మిగతా3లో



## మన తలలపై వేలాడుతున్న కత్తి మనపైనే పడింది

- డీలిమిటేషన్‌పై భగ్గుమన్న తమిళనాడు సీఎం
- తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలకు చారిత్రక అన్యాయం వెల్లడి
- బీజేపీ భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని వ్యాఖ్య
- ఏప్రిల్ 16న నల్లజెండాలతో నిరసనకు పిలుపు

2

## డీలిమిటేషన్
# దంగల్



- కేంద్రం, విపక్షాలు నువ్వా, నేనా?
- నేటినుంచే పార్లమెంటు ప్రత్యేక భేటీ
- మహిళా రిజర్వేషన్ల చట్టానికి సవరణ
- నేడు లోక్‌సభలో బిల్లు పెట్టనున్న కేంద్రం
- మూడొంతుల మెజారిటీ ఉంటేనే ఆమోదం
- కేంద్రానికి విపక్షాల మద్దతు తప్పనిసరి
- సభ ముందుకు 2 డీలిమిటేషన్ బిల్లులు

వివరాలు 4లో..



## నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకున్నాం

- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేం మద్దతు ఇస్తున్నాం
- బిల్లు ప్రవేశపెడుతున్న విధానంపైనే మాకు అభ్యంతరం
- రాజకీయ దురుద్దేశంతో ఈ బిల్లు తెస్తున్నారు
- బిల్లుకు వ్యతిరేకంగా విపక్షాలన్నీ పోరాడుతాయి: ఖర్గే

2

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# 24ఏళ్లలో మోదీపై ఒక్క అవినీతి మచ్చ లేదు

బంగాల్‌లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తృణమూల్ కాంగ్రెస్ దోచుకున్న ప్రతి పైసాను వడ్డీతో సహా తిరిగి వసూలు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. 24 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలో ఉన్నప్పటికీ, ఆయనపై ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఉత్తర బంగాల్‌లోని జల్పాయ్?గుడి జిల్లా రాజ్‌గంజ్‌లోని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. "ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికారం నుంచి వైదొలగడం ఖాయం. ఆ ప్రక్రియను ప్రారంభించే బాధ్యత ఇక్కడ నుంచే ప్రారంభమవుతుంది. ప్రధాని మోదీ గుజరాత్‌లో 12 ఏళ్లు పాలించారు. కేంద్రంలో మరో 12 ఏళ్లుగా నాయకత్వం వహిస్తున్నారు. అయినా సరే ఒక్క రూపాయి అవినీతి ఆరోపణ కూడా ఎదుర్కోలేదు. బంగాల్?లో బీజేపీని అధికారంలోకి తీసుకురండి. టీఎంసీ నాయకులు ప్రజల నుంచి దొంగలించిన ప్రతి పైసాను, వడ్డీతో సహా మేం తిరిగి రాబడతాం" అని అమిత్ షా తెలిపారు.

**టీ తోట కార్మికులకు భూ హక్కులు**

బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టీచర్ల నియామక స్కాంలో రూ.300 కోట్లు, ఉత్తర బంగాల్? వరద సహాయ నిధుల్లో రూ.100 కోట్లు దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అమిత్? షా హెచ్చరించారు. ఉత్తర బంగాల్? మూడు 'టీ'లతో (టీ, టింబర్, టూరిజం) ప్రసిద్ధి చెందిందని, కానీ సీఎం మమతా నాలుగో టీగా బీజేపీ కార్యకర్తల కన్నీళ్లను జోడించారని విమర్శించారు. ఉత్తర



బంగాల్ అభివృద్ధికి ప్రత్యేక పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. టీ తోట కార్మికులకు భూ హక్కులు కల్పించి వారిని భూస్వాములుగా మారుస్తామని వెల్లడించారు. టీఎంసీ గూండాలను గుర్తించి చట్టం ముందు నిలబెట్టడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం (ఈవీఎం)లో కమలం గుర్తుపై ఓటు వేసి బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు.

**'లవ్, ల్యాండ్ జిహాద్‌కు ముగింపు పలుకుతాం'**

ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని, అప్పుడు బంగాల్ అంతటా ఎవరూ నాలుగు వివాహాలు చేసుకోలేరని అమిత్ షా తెలిపారు. తాము లవ్, ల్యాండ్ జిహాద్?కు ముగింపు పలుకుతామని అన్నారు. అలాగే మహిళలకు ప్రతి నెలా రూ. 3 వేలు, నిరుద్యోగ యువతకు రూ. 3000 ఇస్తామని చెప్పారు. తల్లులు, సోదరీమణులు ప్రభుత్వ బస్సుల్లో టికెట్లు కొనాల్సిన అవసరం ఉండదు, వారు ఉచితంగా ప్రయాణించగలుగుతారుని అన్నారు.

**అధికారంలోకి వచ్చాక కేసుల ఉపసంహరణ : అమిత్ షా**

అధికారంలోకి వచ్చిన వెంటనే డార్జిలింగ్?లోని గూర్ఖాలాండ్ సమస్య పరిష్కారానికి రాజ్యాంగబద్ధంగా శాశ్వత పరిష్కారం చూపుతామని అమిత్? షా తెలిపారు. గతంలో జరిగిన హింసాత్మక ఆందోళనల నేపథ్యంలో గుర్ఖా సోదరులపై వేల సంఖ్యలో తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని ఉపసంహరిస్తామని స్పష్టం చేశారు. గుర్ఖా సమస్య పరిష్కారం కోసం గతంలో దిల్లీలో నిర్వహించిన మూడు సమావేశాలకు మమతా హాజరు కాలేదని ఆరోపించారు. మధ్యవర్తిని నియమించినప్పటికీ ఆమె సహకరించలేదని విమర్శించారు. రాష్ట్రంలో చొరబాట్లు, గూండా రాజ్యం, మాఫియా వ్యవస్థకు ముగింపు పలుకుతా మని పేర్కొన్నారు. బంగాల్‌లో మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశ ఏప్రిల్ 23 కాగా, రెండో దశ 29న పోలింగ్ జరగనుంది. మే 24న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2021 బంగాల్ ఎన్నికల్లో టీఎంసీ 213 అసెంబ్లీ సీట్లు రాగా, బీజేపీకి 77 స్థానాల్లో గెలుపొందింది. ఈసారి ఎలాగైనా అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలని చూసుస్తోంది. అటు టీఎంసీ కూడా అదే ప్రయత్నంలో ఉంది.

# నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకున్నాం

డీలిమిటేషన్ బిల్లుకు సంబంధించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అయితే మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని, రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రం అనుసరిస్తున్న విధానంపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని చెప్పారు. రాజకీయ లబ్ధి కోసం కేంద్రం ప్రయత్నిస్తోందని ఖర్గే ఆరోపించారు. బుధవారం దిల్లీలోని ఖర్గే నివాసంలో ఇండి యా కూటమి నేతలు సమావేశమయ్యారు. 16వ తేదీ నుంచి 3రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రతిపక్ష ఇండియా కూటమి సమావేశంలో ప్రధానంగా చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఖర్గే విపక్షాలను దెబ్బతీయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ బిల్లులు తెస్తోందని ఆరోపించారు.

"మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేమంతా అనుకూలం. కానీ వారు దాన్ని తీసుకువచ్చిన విధానం పట్ల మాకు అభ్యంతరాలున్నాయి. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితం. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణిచివేయడానికే ప్రభుత్వం ఇలా చేస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు మద్దతు ఇవ్వాలని మేమంతా నిర్ణయించాం. 2010 నుంచి 2023 వరకు రాజ్యాంగ సవరణకు అంగీకరించాం. పాత సవరణలనే అమలు చేయాలని కోరుతున్నాం. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) విషయంలో ప్రభుత్వం కొన్ని గిమ్మిక్కులు చేస్తోంది. పార్టీలన్నీ ఏకతాటిపై నిలిచి పార్లమెంటులో ఐక్యంగా పోరాడాలి. మేం ఈ బిల్లును వ్యతిరేకిస్తాం, కానీ మహిళా రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం కాదు. ఈ బిల్లులో వారు పొందుపరిచిన విధానం చూస్తే కనీసం జనాభా లెక్కల ప్రక్రియను కూడా పూర్తి చేయకుండానే డీలిమిటేషన్ అంశాన్ని



చేర్చారు. రాజ్యాంగ అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వ్యవస్థ తన గుప్పిట్లోకి తీసుకుంటోంది. ప్రధానంగా వ్యవస్థలు, పార్లమెంటు చేతుల్లో ఉండాల్సిన అధికారాన్ని ఎప్పుడైనా డీలిమిటేషన్ మార్చుకునే వీలుగా వారు తమ చేతుల్లోకి తీసుకున్నారు. అసోం, జమ్మూకశ్మీర్‌లో వారు ఇప్పటికే మమ్మల్ని మోసం చేశారు."

**'ఎన్నికలు వేళ ఈ ప్రక్రియ ఎందుకు?'**

మరోవైపు, కేంద్రం తీసుకువస్తున్న డీలిమిటేషన్ బిల్లు చాలా ప్రమాదకరమైనదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. "లోక్‌సభలో పార్లమెంటరీ సీట్లను 50 శాతం పెంచుతామని, అదే సమయంలో అన్ని రాష్ట్రాల్లోనూ సీట్లను పెంచుతామని కేంద్ర హోం మంత్రి, పలువురు ఇతర మంత్రులు చెప్పారు. ఈ బిల్లు ఆధారంగా అనేక రాష్ట్రాల సీట్ల నిష్పత్తి తగ్గుతుంది. జమ్ము కశ్మీర్, అసోంలో పునర్విభజన కమిషన్ పనిచేసిన తీరు చూస్తే, మెజారిటీ సాధించేందుకు ఆ కమిషన్ బీజేపీ చేతిలో ఒక పావుగా మారిందని స్పష్టమైంది. 543 పార్లమెంటరీ సీట్ల ఆధారంగా మహిళా రిజర్వేషన్ జరగాలని ప్రతిపక్షాలన్నీ కోరుకుంటున్నాయి. కొత్త జనాభా లెక్కల తర్వాత నియోజకవర్గాల పునర్విభజన చేయాలి. అలాగే, అన్ని రాష్ట్రాలు, పార్టీలను ఒప్పించి డీలిమిటేషన్ చేయాలి. ఓ వైపు తమిళనాడు, బంగాల్‌లో ఎన్నికలు జరుగుతుండగా ఈ ప్రక్రియ ఎందుకు? డీలిమిటేషన్ కమిషన్ బీజేపీకి ఒక సాధనంగా పనిచేస్తుంది" అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇస్తుంది. మహిళా బిల్లు 2023లోనే పార్లమెంటు ఆమోదం పొందింది. మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికే రాజ్యాంగంలో భాగమైంది. అయితే, ప్రభుత్వం ఇప్పుడు పెడుతున్న బిల్లుతో మహిళా కోటాకు సంబంధం లేదు. డీలిమిటేషన్‌తో గెర్రీమాండరింగ్‌కు పాల్పడే ప్రయత్నం చేస్తోంది. గెర్రీమాండరింగ్‌తో మళ్లీ అధికారం పొందేందుకు ప్రయత్నం చేస్తోంది. కులగణనను విస్మరించే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం చేస్తున్నారు. దక్షిణ, ఈశాన్య, వాయవ్య రాష్ట్రాలకు అన్యాయం జరిగితే సహించం."

**మేమంతా కలిసికట్టుగా ఈ బిల్లును ఓడిస్తాం!**

ఇదిలా ఉండగా, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై జరిగిన ఇండియా బ్లాక్ సమావేశం అనంతరం శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ కూడా మాట్లాడారు. "ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతుండగా, ఈ బిల్లును తీసుకురావడానికి వాళ్లు (బీజేపీ) తొందరపడుతున్న తీరు చూస్తుంటే, ఆ రాష్ట్రాల ఎంపీలు ఓటింగ్‌కు రారని వారు అనుకుంటున్నారు. కానీ అందరూ ఓటింగ్‌కు వస్తున్నారు. డీలిమిటేషన్? బిల్లుపై మేమంతా కలిసికట్టుగా నిర్ణయం తీసుకుని ఈ బిల్లును ఓడిస్తాం. అయితే, మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేం మద్దతు ఇస్తున్నాం. కానీ దాని ముసుగులో వాళు ఆడుతున్న ఈ నియోజకవర్గాల పునర్విభజన ఆట చాలా ప్రమాదకరం" అని సంజయ్? రౌత్? వ్యాఖ్యానించారు.

# మన తలలపై వేలాడుతున్న కత్తి మనపైనే పడింది

ప్రత్యేక పార్లమెంటు సెషన్‌లో నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్) బిల్లుకు సవరణ చేసేందుకు కేంద్రం యోచిస్తుండటంపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ భగ్గుమన్నారు. ఈ సవరణ బిల్లును ప్రతిపాదించడం అనేది తమిళనాడు సహా అన్ని దక్షిణాది రాష్ట్రాలకు భారీ చారిత్రక అన్యాయం చేయడమేనని ఆయన మండిపడ్డారు. 'మన తలలపై వేలాడుతున్న కత్తి మనపైనే పడింది' అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందుకు నిరసనగా గురువారం రోజు (ఏప్రిల్ 16న) తమిళనాడువ్యాప్తంగా నల్లజెండాలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని స్టాలిన్ పిలుపునిచ్చారు. ఇళ్లు, బహిరంగ ప్రదేశాలపై నల్లజెండాలను ఎగురవేయాలన్నారు. ఆత్మగౌరవాన్ని కోరుకునే ప్రతీ తమిళుడు నల్లజెండాలతో కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలపాలని ఆయన కోరారు.

**పార్టీలు, ఎంపీలు ఏకం కావాలి**

తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్న ఈ పెను ముప్పును సమన్వయంతో ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై డీఎంకే ఎంపీలతో పాటు అన్ని రాష్ట్రాల్లోని ఎంపీలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సీఎం స్టాలిన్ వెల్లడించారు. ఇది పార్టీలు, వ్యక్తులకు సంబంధించిన అంశం కాదని, తమ ప్రజల హక్కుల పరిరక్షణతో ముడిపడిన అంశమన్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అన్ని పార్టీలు, ఎంపీలు ఏకం కావాలని పిలుపునిస్తూ ఆయన ఒక ట్వీట్ చేశారు. బుధవారం ఉదయం ఎన్నికల ప్రచారం కోసం తమిళనాడులోని ధర్మపురికి స్టాలిన్ వెళ్లారు. అక్కడి నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డీఎంకే ఎంపీలతో ఆయన అత్యవసరంగా సమావేశమయ్యారు. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన వల్ల తమిళనాడు ఎదుర్కొనే పరిణామాలపై వారితో స్టాలిన్ చర్చించారు. ఆ వెంటనే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల డీఎంకే ముఖ్యనేతలతోనూ ఆయన సంభాషించారు. నిరసన కార్యక్రమాల నిర్వహణపై వారికి దిశానిర్దేశం చేశారు.

**దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తున్నారా ?**



'భారతదేశ వృద్ధికి దోహదపడుతున్నామనే నేరానికి తమిళనాడు, దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తున్నారా ? తమిళనాడు, దక్షిణ రాష్ట్రాలకు ఈ రూపంలో తిరిగి చెల్లిస్తున్నారా ? లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన చట్టానికి సవరణ దిశగా కేంద్రం అడుగులు వేస్తే, యావత్ దక్షిణాదిలో భారీ ఆగ్రహ జ్వాలలు ఎగిసిపడతాయి. దీనిపై వింధ్య పర్వతాలకు దక్షిణాన ఉన్న ప్రతీ దక్షిణ భారతీయుడు ఆగ్రహంతో రగిలిపోతున్నాడు. డీలిమిటేషన్ సవరణ బిల్లు విషయంలో బీజేపీ ముందుకే సాగితే తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుంది. బీజేపీ నిప్పుతో చెలగాటం ఆడుతోంది. ప్రతిపాదిత డీలిమిటేషన్ సవరణ బిల్లును కేంద్రం ఉపసంహరించుకోకుంటే తీవ్ర పర్యవసానాలను ఎదుర్కొంటుంది. తమిళనాడు ప్రజల వాణిని వినిపించుకోకుంటే, బీజేపీ భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుంది. నేను డీఎంకే అధ్యక్షుడి హోదాలో ఈ మాటలు చెప్పడం లేదు. ఆత్మగౌరవం కలిగిన తమిళుడిగా నా మనసులోని మాటలను వినిపిస్తున్నాను' అని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చెప్పారు.

**మహిళా కోటా ముసుగులో డీలిమిటేషన్ బిల్లు**

'మళ్లీ లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు బాగా తగ్గిపోతాయి. రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన సీట్లను పెంచకూడదు. రాష్ట్రాల్లోని ప్రస్తుత లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల నిష్పత్తి ప్రాతిపదికనే డీలిమిటేషన్ జరగాలి. అన్ని రాష్ట్రాల హక్కులను కేంద్ర ప్రభుత్వం గౌరవించాలి. ఏప్రిల్ 16 నుంచి జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సెషన్‌లో బలవంతంగా రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో నియోజకవర్గాల పునర్విభజన సవరణ బిల్లు ఆమోదానికి కుట్ర జరుగుతోంది. ఇప్పుడు అత్యంత ప్రమాదకర అంశం నియోజకవర్గాల పునర్విభజనే. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్‌ను పూర్తి చేయాలని మోదీ సర్కారు భావిస్తోంది. ఈ ప్రతిపాదనను అన్ని విపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఎందుకంటే అలా చేయడం సరికాదు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లోక్‌సభ సీట్లను 80 నుంచి 240కు పెంచాలని అనుకుంటున్నారు' అని డీఎంకే ఎంపీ దయానిధి మారన్ పేర్కొన్నారు.

**నల్ల చొక్కాలు ధరించి పార్లమెంటుకు**

'వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలోనే ఈ కీలకమైన సవరణ బిల్లుల ఆమోదానికి కసరత్తును కేంద్ర సర్కారు ఎందుకు మొదలుపెట్టింది ? ఈ వివాదాస్పద బిల్లులపై ఎన్నడూ అన్ని రాష్ట్రాలతో కేంద్రం చర్చించనే లేదు. బలవంతంగా వాటిని ఆమోదించుకునేందుకు యత్నిస్తున్నారు. ఇలా చేయడం దేశానికి మంచిది కాదని సీఎం స్టాలిన్ అంటున్నారు. డీఎంకే ఎంపీలమంతా నల్ల చొక్కాలను ధరించి పార్లమెంటుకు వెళ్తాం. ప్రతిపాదిత బిల్లులకు వ్యతిరేకంగా ఓట్లు వేస్తాం. తమిళనాడు ప్రజలంతా ఇళ్లపై నల్లజెండాలు పెట్టి, ప్రధాని మోదీతో ఏకీభవించం అనే సందేశాన్ని ఇస్తారు. తమిళనాడు ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసే బీజేపీకి రాష్ట్ర ప్రజలు ఎన్నడూ ఓట్లు వేయరు' అని డీఎంకే ఎంపీ దయానిధి మారన్ చెప్పారు.

## మాతృమూర్తి పేరిట మొక్క నాటాలి

ప్రజలందరూ 9 పనులు చేస్తామంటూ ప్రతిజ్ఞ తీసుకోవాలని కోరారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. నీటి సంరక్షణ, ప్రకృతి వ్యవసాయం నుంచి ఫిట్‌నెస్, సేవ వరకు 9 ప్రతిజ్ఞలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందిన కర్ణాటక, భారత్?ను సాకారం కోసం 9 పనులు చేయాలన్నారు. కర్ణాటక మాండ్య జిల్లాలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ, ఆదిచుంచనగిరి మఠంలో గురు భైరవైఖ్య మందిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ, ఈ మేరకు 9 ప్రతిజ్ఞలు పాటించాలని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడిన మోదీ, మొదటి వాగ్దానంగా జల సంరక్షణను ప్రస్తావించారు. తర్వాత ప్రతి ఒక్కరూ 3 మొక్కలు నాటాలని సూచించిన ప్రధాని, అందులో ఒకటి తమ మాతృమూర్తి పేరిట నాటాలని కోరారు. బహిరంగ, మతపరమైన ప్రాంతాల్లో పరిశుభ్రత, స్థానిక ఉత్పత్తుల కొనుగోలు, స్థానిక పర్యాటకాన్ని ప్రోత్సహించడం, చిరుధాన్యాలు తినడం, నూనె వాడకాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన భోజనం చేయడం వంటి ప్రతిజ్ఞలు చేయాలని సూచించారు. యోగా, శారీరక దారుఢ్యం, ప్రకృతికి సేవ చేయడం వంటి అంశాలను కూడా ప్రస్తావించారు.

"శ్రీ కాల భైరవ ఆలయాన్ని సందర్శించి పూజలు చేయడం, శ్రీ గురు భైరవైక్య ఆలయాన్ని ప్రారంభించడం నా మనసులో ఎప్పటికీ నిలిచిపోతాయి. మీ అందరి మధ్యకు వచ్చే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నా హృదయం ప్రస్తుతం ఎన్నో భావోద్వేగాలతో నిండిపోయింది. వాటిని మాటల్లో వర్ణించడం కష్టం. భారతదేశం వేల సంవత్సరాలుగా వర్ధిల్లుతున్న ఒక సజీవ నాగరికత. ప్రపంచంలోని అతి తక్కువ దేశాలకు మాత్రమే ఇంత సుదీర్ఘ కాలం పాటు నిలిచి ఉండే సంప్రదాయాలు ఉన్నాయి. ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠం సంప్రదాయ నిరంతరతకు ప్రతీక. దాదాపు 2,000 సంవత్సరాల చరిత్ర ఈ మఠానికి ఉంది. మన సమాజంలో కేవలం ఆధ్యాత్మిక మార్గదర్శకత్వానికే పరిమితం కాని మహనీయులు పుడుతూనే ఉన్నారు. వారు ప్రజల మధ్యే జీవించారు. వారు ప్రజల సుఖదుఃఖాలను అర్థం చేసుకున్నారు. ప్రజల కష్టాలను స్వయంగా అనుభవించి, సమాజాన్ని దుఃఖం, బాధలు ఇబ్బందుల నుంచి బయటపడేసే మార్గాన్ని చూపించారు. దివంగత బాలగంగాధరనాథ మహాస్వామి విద్య, వైద్య రంగాల్లో మార్పు కోసం ఎంతో కృషి చేశారు. కర్ణాటక ఫిలాసఫి, టెక్నాలజీ రెండింటిలోనూ మెరుగ్గా ఉంటుందని నేను ఎప్పుడూ చెబుతూనే ఉంటాను."

**కోట్ల మంది ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యం**

అంతకుముందు కర్ణాటక మాండ్య జిల్లాలో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆదిచుంచనగిరి మఠానికి వెళ్లి అక్కడ గురు భైరవైఖ్య మందిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిచుంచనగిరి మఠం 71వ పీఠాధిపతి బాలగంగాధరనాథ మహాస్వామి స్మృత్యర్థం ఈ ఆలయం నిర్మించారు. తర్వాత అక్కడ జరిగిన సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, సౌందర్య లహరి– శివ మహిమ స్తోత్రం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాని ఎఱ దేవెగౌడ, కేంద్ర మంత్రి కుమారస్వామి, శోభా కరంద్లాజే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా కొన్ని కోట్ల మంది ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యం అందిస్తున్నామని ప్రధాన మోదీ వెల్లడించారు. ప్రస్తుతం ఈ పథకం కింద 70 ఏళ్లు దాటిన వృద్ధులకు కూడా అవకాశం కల్పించామని వివరించారు.

## డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన పనిలేదు

మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు కోసం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజనపై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్రవర్గాలు తెలిపాయి. లోక్‌సభలో అన్ని రాష్ట్రాల వాటాను ఏకరీతిగా 50శాతం పెంచనున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పినట్లు జాతీయ మీడియా పేర్కొంది. దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన పనిలేదని కేంద్రవర్గాలు పేర్కొన్నాయి. 2011 జనాభా లెక్కలు ఇక్కడ నిర్ణయాత్మక అంశం కావని తెలిపాయి. అంటే దామాషా పరంగా చూస్తే ఎటువంటి మార్పూ ఉండదని, ప్రాతినిధ్యం తగ్గుతుందేమోనన్న దక్షిణాది ఆందోళనలను ఈ విధానం నివారిస్తుందని వివరించాయి. దక్షిణాది రాష్ట్రాలకు ఎటువంటి నష్టమూ వాటిల్లదని, ప్రతీ రాష్ట్రానికి కేటాయించిన సీట్ల సంఖ్య కూడా 50 శాతం పెరుగుతుందని స్పష్టం చేశాయి.

**అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం : నిర్మలా సీతారామన్**

మరోవైపు నియోజకవర్గాల పునర్విభజనను ప్రతిపక్ష కూటమి వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్? స్పందించారు. డీలిమిటేషన్ కమిషన్ ప్రతి రాజకీయ పార్టీని సంప్రదిస్తుందని స్పష్టం చేశారు. బంగాల్?లోని పూర్బ బర్ధమాన్‌లో పర్యటించిన ఆమె, ఈ మేరకు ప్రముఖ వార్త సంస్థ ఏఎన్ఐతో మాట్లాడారు. డీలిమిటేషన్ విభజిస్తుందన్న బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యలపై నిర్మలా సీతారామన్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఆమె మహిళలకు రిజర్వేషన్లను ఆపి, బంగాల్ ప్రజల మనసుల్లో భయాన్ని నింపడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. "లోక్‌సభలో సీట్లను 850కి పెంపు అనేది ఒక గరిష్ట పరిమితి. ప్రతి రాష్ట్రానికి ఒక డీలిమిటేషన్ కమిటీ ఉంటుంది. అది అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం తీసుకుంటుంది. మరి భయం ఎందుకు? మీకు ఎస్?ఐఆర్? అంటే భయమా? ఎన్నికల సంఘం, పార్లమెంట్ ఆమోదించిన ప్రతి చట్టం గురించి మీకు భయం. కానీ ఇక్కడ మీరేమీ చేయరు" అని నిర్మలా సీతారామన్ అన్నారు.

## అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం



హిందువుల అత్యంత పవిత్ర యాత్రల్లో ఒకటైన అమర్‌నాథ్ యాత్ర 2026 కోసం నమోదు ప్రక్రియ బుధవారం నుంచి అధికారికంగా ప్రారంభమైంది. కశ్మీర్ హిమాలయాల్లో జరిగే ఆ యాత్ర 2026 జులై 3వ తేదీన ప్రారంభమై ఆగస్టు 28 వరకు కొనసాగునుంది. ప్రతి ఏడాది లాగానే ఈసారి కూడా లక్షలాది భక్తులు పాల్గొననున్నారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సంవత్సరం యాత్రకు నమోదు ప్రక్రియ మరింత సులభతరం చేయడానికి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండు విధానాలను అందుబాటులో ఉంచారు. భక్తులు శ్రీ అమర్‌నాథ్ ష్రైన్ బోర్డ్ అధికార వెబ్‌సైట్ ద్వారా ఆన్?లైన్?లో నమోదు చేసుకోవచ్చు. అదే విధంగా దేశవ్యాప్తంగా 550కి పైగా గుర్తింపు పొందిన బ్యాంక్? శాఖల్లో కూడా నమోదు సదుపాయం కల్పించారు. ఇందులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యెస్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఈసీఈసీ బ్యాంక్‌లు ఉన్నాయి.

**ముందస్తు నమోదు అవసరం**

యాత్రలో పాల్గొనే భక్తులు వీలైనంత త్వరగా నమోదు పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. ఎంపిక చేసిన యాత్ర వివరాలు తేదీకి ఏడు రోజుల ముందుగానే మూసివేస్తారని తెలిపారు. నమోదు పూర్తయిన భక్తులకు సిస్టమ్? ద్వారా యాత్రా పర్మిట్ పత్రం అందుతుందని అన్నారు. దానిలో తేదీ, ఎంచుకున్న మార్గం, ప్రవేశ సమయం వంటి వివారాలు స్పష్టంగా ఉంటాయి. అంతే కాకుండా ఈ సంవత్సరం భద్రతా చర్యలు కట్టుదిట్టంగా మార్చారని తెలిపారు. అందులో భాగంగా యాత్ర సమయంలో యాత్రికుల కదలికలను పర్యవేక్షించేందుకు వీలుగా ప్రతి వ్యక్తికి ఆర్ఎఫ్ఐడీ(రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్) కార్డులు జారీ చేస్తారని చెప్పారు. యాత్రను సురక్షితంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు వీలుగా యాత్రికలు వైద్య పరీక్ష చేయించుకుని, తప్పనిసరి వైద్య ఫారాలను సమర్పించాలని కూడా పరిపాలన యంత్రాంగం ఆదేశించింది. అమర్‌నాథ్ యాత్ర భారతదేశంలోని అత్యంత ముఖ్యమైన మతపరమైన యాత్రలలో ఒకటి. ఇక్కడ లక్షలాది మంది భక్తులు సహజంగా ఏర్పడిన మంచు శివలింగాన్ని దర్శించుకోవడానికి కష్టతరమైన పర్వత మార్గాల గుండా ప్రయాణిస్తారు. ఈ ఏడాది యాత్ర జూలై 3 నుంచి ప్రారంభమై, మొత్తం 57 రోజుల పాటు కొనసాగనుంది. అంటే ఆగస్టు 28న రక్షా బంధన్ సందర్భంగా ముగియనుంది.

అమర్‌నాథ్ యాత్రకు ఎలా నమోదు చేసుకోవాలి

యాత్రకు వెళ్లాలని అనుకునేవారందరికీ అధికారులు రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేశారు. భక్తులు రెండు అధికారిక పద్ధతుల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు :

శ్రీ అమరనాథ్‌జీ ష్రైన్ బోర్డ్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ నమోదు

దేశవ్యాప్తంగా నిర్దేశిత బ్యాంకు శాఖలలో ఆఫ్‌లైన్ నమోదు

చెల్లుబాటు అయ్యే ప్రయాణ అనుమతిని పొందే ముందు దరఖాస్తుదారులు వ్యక్తిగత వివరాలు, పత్రాలు సమర్పించి, ధ్రువీకరణను పూర్తి చేయాలి. ఈ అనుమతి లేకుండా, పుణ్యక్షేత్ర మార్గంలోకి ప్రవేశం అనుమతి లేదు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2024/13906



# తొలి గ్రామీణ అన్న క్యాంటీన్ అవనిగడ్డలో ప్రారంభించటం శుభ పరిణామం

**అవనిగడ్డ, స్వర్ణసాగరం**





తొలి గ్రామీణ అన్న క్యాంటీన్ అవనిగడ్డలో ప్రారంభించటం శుభ పరిణామం అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం అవనిగడ్డలో ముడా నిధులు రూ.61లక్షలతో పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ శాఖ పర్యవేక్షణలో నిర్మించిన అన్న క్యాంటీనును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విచ్చేసి ప్రారంభించారు. క్యాంటీనులో సామాన్య ప్రజలతో కలిసి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, కలెక్టర్ బాలాజీ రూ.5భోజనం చేసి నాణ్యత పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలోనే ఈ అన్న క్యాంటీన్ నిర్మాణం చేపట్టి, కొంతకాలం రూ.5కే భోజనం అందించినప్పటికీ, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్యాంటీన్ మూసేసి పేదలకు అన్యాయం చేయటమే కాకుండా ఈ భవనంలో మత్స్య శాఖ కార్యాలయం ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 207 అన్న క్యాంటీన్లు నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నూతనంగా 62 అన్న క్యాంటీన్లను ఏడాదికి రూ.58 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసి మరింత మంది పేదలకు అన్న క్యాంటీన్ సౌకర్యం అందుబాటులోకి తెచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మత్స్య శాఖ కార్యాలయాన్ని వేరొక భవనంలోకి తరలించి, అన్న క్యాంటీన్ అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం అందిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ అందిస్తున్న సహకారం విశేషం అన్నారు. అధికార యంత్రాంగం విశేష కృషితో అవనిగడ్డ నియోజకవర్గం రాష్ట్రస్థాయిలో 11వ ర్యాంకు, జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో త్వరలో నియోజకవర్గంలో కీలకమైన ఔట్ ఫాల్ స్లూయీజుల సమస్యకు పరిష్కారం చూపబోతున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ వ్యక్తిగత పనులపై నియోజకవర్గ కేంద్రానికి వచ్చే ప్రజలకు, ఉదయాన్నే పనికి వచ్చే కార్మికులకు మధ్యాహ్న భోజన ఖర్చు భారం కాకుండా రూ.5కే నాణ్యమైన భోజనం అందించటం ఈ అన్న క్యాంటీన్ ఉద్దేశం అన్నారు. అన్న క్యాంటీన్లలో అందించే ఆహారం అక్షయ పాత్ర ఫౌండేషన్ పేరుతో ఇస్కాన్ వారు అత్యంత పరిశుభ్ర వాతావరణంలో భోజనం వండి అన్న క్యాంటీన్లకు సరఫరా చేస్తారని తెలిపారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. అన్న ఎన్టీఆర్ పేరుతో అన్న క్యాంటీన్లు, డొక్కా సీతమ్మ పేరుతో పాఠశాలల్లో నాణ్యమైన భోజనం, రేషన్ దుకాణాల ద్వారా ఉచిత బియ్యం అందిస్తూ కూటమి ప్రభుత్వం పేదలకు అండగా

# ఇనార్బిట్ మాల్‌లో ఇంద్రియ స్టోర్ ప్రారంభం

**విశాఖపట్నం, స్వర్ణసాగరం**



నగరంలోని ఇనార్బిట్ మాల్‌లో ఆదిత్య బిర్లా జ్యువెలరీ బ్రాండ్ ఇంద్రియ తన కొత్త స్టోర్‌ను ప్రారంభిస్తూ దక్షిణ మార్కెట్లలో విస్తరణను కొనసాగిస్తోంది. ఈ ప్రారంభం, ఆంధ్రప్రదేశ్‌లో ఇంద్రియ 3వ స్టోర్‌గా నిలుస్తూ, రాష్ట్రంలో బ్రాండ్ ఉనికిని మరింత బలోపేతం చేస్తోంది. దక్షిణ భారతదేశం అంతటా తన మార్కెట్టును విస్తరిస్తున్న ఇంద్రియ, ఈ కొత్త స్టోర్ ద్వారా ప్రాంతీయ విస్తరణకు మరో ముందడుగు వేసింది. నగరంలోని ప్రముఖ షాపింగ్ గమ్యస్థానాలలో ఒకటైన ఈ కొత్త స్టోర్, వివాహం, పండుగ, సమకాలీన, రోజువారీ సేకరణలలో బంగారం, పోల్కీ, వజ్రాల ఆభరణాల్లో 32,000కు పైగా జాగ్రత్తగా ఎంపిక చేసిన డిజైన్లను అందిస్తోంది. ఇది వినియోగదారులకు అందుబాటులో ఉన్న అత్యంత విస్తృతమైన కలెక్షన్‌లలో ఒకటిగా నిలుస్తోంది. ఈ స్టోర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కారిగారి గది, హస్తకళ నైపుణ్యం, వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా రూపొందించే ప్రక్రియపై వినియోగదారులకు లోతైన అనుభవాన్ని అందిస్తుంది. ఈ ప్రారంభంతో, ఇంద్రియ దేశవ్యాప్తంగా తన ఉనికిని మరింత విస్తరిస్తోంది. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, పుణే, బెంగళూరు, అహ్మదాబాద్, జైపూర్, పాట్నా, ఇండోర్, లక్నో వంటి ప్రధాన నగరాల్లో స్టోర్‌లను నిర్వహిస్తూ, అభివృద్ధి చెందుతున్న పట్టణ మార్కెట్లలోకి కూడా క్రమంగా అడుగుపెడుతోంది. ఆదిత్య బిర్లా గ్రూప్ మద్దతుతో, ఇంద్రియ వేగంగా ఎదుగుతున్న జాతీయ ఆభరణాల బ్రాండ్‌గా తన స్థానాన్ని మరింత బలోపేతం చేస్తోందని సంస్థ సీఈవో సందీప్ కోహ్లీ పేర్కొన్నారు.

## నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై సమీక్ష

**గన్నవరం, మహానగర్:**



నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బుధవారం విజయవాడలోని తన కార్యాలయంలో ఇంజనీరింగ్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో నిర్వహించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్న ఆయన, గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రత్యేకంగా కేటాయించనున్న రూ.25 కోట్ల నిధులను సంబంధించి అన్ని మండలాలకు సంబంధించి ప్రతిపాదనల గురించి సమీక్షించారు. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, తాగునీటి సరఫరా, విద్యుత్ మరియు ఇతర ప్రాథమిక సదుపాయాల అభివృద్ధి చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రాధాన్యత గల పనులకు వెంటనే అనుమతులు మంజూరు చేసి, ఇప్పటికే ప్రారంభమైన పనులను నిర్దిష్ట గడువులోపు నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించిన ఆయన, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సమానంగా అభివృద్ధి చేరేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. నియోజకవర్గాన్ని మౌలిక వసతుల పరంగా ఆదర్శంగా నిలపడం తన లక్ష్యమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రులను తరిమేసేందుకు సర్కారు కుట్ర

-మొదటిపేజీ తరువాయి

అవే కాకుండా అదనంగా మరో రూ.6 వేల కోట్లతో మొత్తంగా రూ.26 వేల కోట్లతో పోర్టులకు సంబంధించి విస్తరణ ప్రణాళిక కూడా సిద్ధమైంది. మా హయాంలోనే దాదాపు 95 శాతం ప్రాజెక్టుల పనులు పూర్తి చేశాం. మా ప్రభుత్వ హయాంలోనే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పూర్తి చేశాం. 2024 మార్చి 12న ఎన్నికల కోడ్ రావడంతో ప్రత్యక్ష ప్రారంభానికి వీలుపడలేదు. అదే ఏడాది ఆగస్టులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రెండేళ్ల క్రితమే జాతికి అంకితమైన ఈ ఫిషింగ్ హార్బర్‌ను దురదృష్టవశాత్తు అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం మత్స్యకారులకు అప్పగించకుండా కుట్రులతో వ్యవహరిస్తోంది' అని నిప్పులు చెరిగారు. బుధవారం వైఎస్ జగన్ శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం బోగోలు మండలంలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. స్థానిక మత్స్యకారులతో మమేకమయ్యారు. అనంతరం వారినుద్దేశించి మాట్లాడారు. రెండేళ్లయినా ఇంత వరకు దీనిని గంగుపుత్రులకు అప్పగించకుండా వారి పొట్ట కొట్టేందుకు చంద్రబాబు సర్కారు హార్బర్ భూములను సాగర్ డిఫెన్స్ సంస్థకు కట్టబెట్టిందని ధ్వజమెత్తారు. 'జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమే కుట్ర చేస్తోంది. రాబోయేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే. మేము రాగానే ప్రైవేట్ డిఫెన్స్ కంపెనీని అక్కడి నుంచి తరిమేస్తాం. రాష్ట్రంలోని 10 ఫిషింగ్ హార్బర్లు మత్స్యకారుల హక్కు, ఆస్తి. వాటిని ఎవరూ సొంతం చేసుకోలేరు. మత్స్యకారులందరినీ పక్కాగా మ్యాపింగ్ చేసి, ఆర్థిక తోడ్పాటు అందించి.. ఆ హార్బర్ల పరిధిలోనే మెకనైజ్డ్ బోట్లకు యజమానులను చేస్తాం' అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

**రూ.26 వేల కోట్లతో పనులు**

రాష్ట్రంలో ఎంత ఘోరంగా అన్యాయాలు జరుగుతున్నాయనడానికి ఈ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఉదాహరణ. మా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా మొత్తంగా రూ.26 వేల కోట్లతో అన్ని రకాల అనుమతులతో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల పనులు ప్రారంభించాం. ఇప్పటికే మూలపేట, మచిలీపట్నం పనులు 35 శాతం పూర్తి కాగా, రామాయపట్నం పోర్టు పనులు దాదాపు పూర్తయ్యాయి. ఫిషింగ్ హార్బర్లలో జువ్వలదిన్నెను కూడా పూర్తి చేశాం. రాష్ట్రంలో అంతకు ముందు 4 ప్రదేశాల్లో 6 పోర్టులు ఉంటే, కొత్తగా మరో నాలుగు పోర్టులకు శ్రీకారం చుట్టాం. వాటి ద్వారా వాళ్ల జీవన ప్రమాణాలు మెరుగు పడాలని రాష్ట్రవ్యాప్తంగా ఒక మ్యాప్ గీసి పనులు చేపట్టాం. ఎక్కడెక్కడైతే మత్స్యకారులున్నారో వాళ్లందరికీ హక్కుగా ఫిషింగ్ హార్బర్లు రావాలి. దేవుడి దయతో మన ప్రభుత్వ హయాంలోనే వీట న్నింటికీ వేగంగా అడుగులు ముందుకు పడ్డాయి. పోర్టులకు సంబంధించి కీలకమైన భూ సేకరణలు కూడా పూర్తి చేసి, అన్ని రకాల అనుమతులు తీసుకొచ్చాం. ఈ పోర్టులన్నింటినీ ఎటువంటి ఇబ్బంది లేకుండా, బ్యాంకు రుణాలను సైతం దీనికి టై అప్ చేశాం. ఫైనాన్సియల్ క్లోజర్ కూడా కంప్లీట్ చేసి, మారిటైమ్ బోర్డు క్రియేట్ చేశాం.

## దక్షిణాదికి ఎలాంటి నష్టం జరగదు

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబుతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సమావేశమయ్యారు. సుమారు రెండున్నర గంటలపాటు జరిగిన ఈ భేటీలో ఆ రెండు అంశాలకు సంబంధించిన ముసాయిదా బిల్లుల్లో పొందుపరిచిన అంశాలపై చర్చించారు. లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యను 50 శాతం పెంచుతామని మాత్రమే బిల్లులో ఉందని, దాని వల్ల జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కొన్ని రాజకీయ పార్టీలు లేవనెత్తుతున్న సందేహాలపై ప్రధానంగా చర్చ జరిగింది. ఆ సందేహాల్ని నివృత్తి చేసుకునేందుకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్‌తో పాటు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడితో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. జనాభాతో సంబంధం లేకుండా ప్రతి రాష్ట్రంలో ఇప్పుడున్న లోక్‌సభ స్థానాలు 50 శాతం పెరుగుతాయని, అదే విషయాన్ని పునర్విభజన బిల్లులో కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంటుందని వారు స్పష్టతనిచ్చారు. దాంతో సంతృప్తి చెందిన కూటమి పార్టీల నేతలు ఆ బిల్లును కలిసికట్టుగా స్వాగతించాలని నిర్ణయించారు. కొందరు కావాలనే ఆ బిల్లుపై దుష్ప్రచారం చేస్తున్నారన్న అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది.

**అసెంబ్లీ స్థానాల పెంపుపై అప్పుడే స్పష్టత**

జనాభాతో సంబంధం లేకుండా ప్రతి రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు 50 శాతం పెంచినప్పుడు ఒక లోక్‌సభ స్థానం పరిధిలోని సగటు జనాభాకు సంబంధించి రాష్ట్రానికి రాష్ట్రానికి మధ్య చాలా వ్యత్యాసం ఉండొచ్చని చర్చకు వచ్చింది. ఈశాన్య రాష్ట్రాల్లో ఒక్కో లోక్‌సభ స్థానం పరిధిలో సగటు జనాభా చాలా తక్కువ ఉంటే, కేరళ వంటి అధిక జనాభా కలిగిన రాష్ట్రాలో 20 లక్షల వరకు ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో సగటు జనాభా సుమారు 13 లక్షల వరకు ఉంటుందన్న చర్చ జరిగింది. అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య కూడా 50 శాతం పెంచే అంశాన్ని పునర్విభజన ముసాయిదా బిల్లులో ప్రస్తావించకపోవడంపై కేంద్ర మంత్రులతో కూటమి నేతలు మాట్లాడారు. ఆ అంశం ముసాయిదాలో ప్రస్తావించకపోయినా, పార్లమెంటులో చర్చ సందర్భంగా దానిపై స్పష్టతనిస్తామని, కానిపక్షంలో అసెంబ్లీ సీట్లు 50 శాతం పెంచే అధికారాన్ని పునర్విభజన కమిటీకే ఇస్తామని కేంద్ర మంత్రులు స్పష్టం చేసినట్టు తెలిసింది.

## నేటి నుంచి జనగణన

-మొదటిపేజీ తరువాయి

అనంతరం జనాభా గణన సిబ్బంది కూడా ప్రజలు సరిగా నమోదు చేశారా? లేదా ? అని పరిశీలన చేస్తారన్నారు. దీనివల్ల జనాభా గణన సిబ్బంది పని సులభమవుతుందన్నారు.

**జనాభా గణనకు 1.10 లక్షల మంది ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు**

జనాభా గణనకు 1.10 లక్షల మంది ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లను వినియోగిస్తామని నివాస్ చెప్పారు. జనాభా గణన సిబ్బంది 80 శాతం మంది గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులే ఉంటారని తెలిపారు. జనాభా గణనకు వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించాలని, వాస్తవ సమాచారం ఇవ్వాలని కోరారు. జనాభా గణన సిబ్బందికి ఆటంకాలు కల్పిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. 2027 ఫిబ్రవరి 28వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు ఉన్న జనాభా ఆధారంగా జనగణన జరుగుతుందన్నారు. 2011లో చివరి జనగణన నిర్వహించగా, 2027లో జరగబోయేది 16వదని, స్వాతంత్ర్యం వచ్చాక ఎనిమిదో విడత అని వివరించారు. ' ప్రజలు https://se.census.gov.in పోర్టల్‌లో తమ మొబైల్ నంబర్‌తో లాగిన్ అయ్యి, ఇంటిని జియో--ట్యాగ్ చేసి వివరాలు నమోదు చేయాలి. అది పూర్తయిన తర్వాత ఒక ప్రత్యేకమైన స్వీయ గణన ఐడీ జనరేట్ అవుతుంది. ఈ ఐడీని ఎన్యూమరేటర్‌కు అందజేసి క్షేత్రస్థాయి తనిఖీ సమయంలో ధ్రువీకరించాల్సి ఉంటుంది. వాటికి అదనంగా తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వంట ఇంధనం, స్నాన సౌకర్యం, వంటగది వంటి సౌకర్యాలు నమోదు చేయాల్సి ఉంటుంది. కుటుంబ ఆస్తులు (టీవీ, ఇంటర్నెట్, మొబైల్, వాహనాలు), ప్రధాన ఆహారం, మొబైల్ నంబర్ వంటి వివరాలు కూడా నమోదు చేయాలి. జనాభా గణన సందర్భంగా విద్య, కులం వంటివాటి ధ్రువీకరణకు ఎటువంటి రుజువులు, పత్రాలు అడగరు. జనాభా గణనకు ఆధార్ నంబర్‌తో సంబంధం లేదు. జనాభా గణన వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహిస్తారు. ఆ సమయంలో కుల గణనకు కూడా కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేస్తుంది. ఇళ్ల జాబితా, ఇళ్ల గణన మే 1 నుంచి 30 వరకు కొనసాగుతుంది. ఇళ్ల జాబితా సేకరణలో భవనాలు, ఇళ్లకు నంబర్లు ఇస్తారు. గృహ జాబితా దశలో మొత్తం 33 ప్రశ్నలకు వివరాలను పొందుపరచాల్సి ఉంటుంది. ఇందులో గృహ నిర్మాణ అంశాలు (ఫ్లోర్, గోడ, పైకప్పు), గృహ వినియోగం, గృహ స్థితి, కుటుంబ సభ్యుల సంఖ్య, కుటుంబ యజమాని వివరాలు, ఎస్సీ, ఎస్టీ సామాజిక స్థితి, గదుల సంఖ్య, నివాసం ఉంటున్న వివాహిత జంటలు వంటి అంశాలు ఉంటాయి.

## ఫ్లిప్‌కార్ట్ తో ఉబర్ భాగస్వామ్యం

**స్వర్ణసాగరం విజయవాడ**

స్వదేశీ ఈ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ ఫ్లిప్‌కార్ట్, భారతదేశంలోని ప్రముఖ మొబిలిటీ ప్లాట్‌ఫామ్‌లలో ఒకటైన ఉబర్‌తో భాగస్వామ్యాన్ని చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ భాగస్వామ్యం ద్వారా వినియోగదారులు అర్హత కలిగిన ప్రతి ఉబర్ ప్రయాణంపై సూపర్‌కాయిన్‌లను సంపాదించవచ్చు. ఈ కార్యక్రమం, సూపర్‌కాయిన్‌లను ఒక జీవనశైలి లాయల్టీ ప్రోగ్రామ్‌గా ముందుకు తీసుకువెళుతుంది. ఇది వినియోగదారులు తమ రోజువారీ ప్రయాణాలపై సంపాదించడానికి వీలు కల్పిస్తూనే, భారతదేశపు లాయల్టీ వ్యవస్థను పోలిన రివార్డ్స్ ప్రోగ్రామ్‌ను నిర్మించాలనే ఫ్లిప్‌కార్ట్ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళుతుంది;. ఉబర్‌కు ఇది రోజువారీ మొబిలిటీకి అదనపు విలువను జోడిస్తుంది. వినియోగదారులు తమ ఫ్లిప్‌కార్ట్, ఉబర్ ఖాతాలను అనుసంధానించటం ద్వారా, ప్రతి అర్హత గల రైడ్‌పై తమ ఛార్జీలో 4 శాతం సూపర్‌కాయిన్‌లను సంపాదించవచ్చు. ఒక్కో ట్రిప్‌కు గరిష్టంగా 150 కాయిన్‌ల వరకు పొందవచ్చు. మొత్తం సంపాదనపై ఎటువంటి పరిమితి లేదు. ఈ సూపర్‌కాయిన్‌లు నేరుగా వినియోగదారుడి ఫ్లిప్‌కార్ట్ ఖాతాకు జమ చేయబడతాయి. ఫ్లిప్‌కార్ట్ మినిట్స్, క్లియర్‌ట్రిప్, భాగస్వామ్య ఆఫర్‌లతో సహా ఫ్లిప్‌కార్ట్ పర్యావరణ వ్యవస్థ అంతటా వీటిని రీడీమ్ చేసుకోవచ్చు.

## దేశవ్యాప్తంగా రూ. 1 లక్ష కోట్ల ఏయూఆర్‌ఎం మైలురాయిని చేరుకున్న పీరమల్ ఫైనాన్స్

**స్వర్ణసాగరం విజయవాడ**

రిటైల్ రంగంపై ప్రధానంగా దృష్టి సారిస్తూ పనిచేసే ప్రముఖ ఎన్బీఎఫ్సీగా పీరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ తన వృద్ధి ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. కంపెనీ మొత్తం అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ విలువ రూ, 1 లక్ష కోట్ల మైలురాయిని అధిగమించింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు భారతదేశంలోని ప్రాంతీయ, సెమీ-అర్బన్ మార్కెట్లలో కంపెనీ బలమైన ఎదుగుదలను ఈ విజయం స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. పీరమల్ ఫైనాన్స్‌కు ఆంధ్రప్రదేశ్ ఒక ప్రధాన మార్కెట్‌గా కొనసాగుతోంది. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలు వంటి ప్రధాన నగరాల్లో ఉన్న 31 బ్రాంచిల మద్దతుతో కంపెనీకి బలమైన లోన్ బుక్ ఉంది. రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న నగరాలు, పట్టణాల్లో ప్రధానంగా హోమ్ లోన్, బిజినెస్ లోన్‌లకు డిమాండ్ బాగా పెరుగుతోంది.
గత నాలుగు సంవత్సరాల్లో, కంపెనీ తన పంపిణీ నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించింది. విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని అనేక జిల్లాలతో పాటు టయర్-2, టయర్-3 మార్కెట్లలోకీ కంపెనీ విస్తరించింది. ప్రాంతీయ వృద్ధి మార్కెట్లపై ప్రధానంగా దృష్టి సారిస్తూనే, రాబోయే సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా 1,000 ప్రాంతాలకు విస్తరించాలనే లక్ష్యాన్ని కంపెనీ నిర్దేశించుకుంది. గత నాలుగు సంవత్సరాల్లో సంస్థ రిటైల్ రుణ వ్యాపారం దాదాపు నాలుగు రెట్లు పెరిగింది. ఈ సందర్భంగా పీరమల్ ఫైనాన్స్ ఎండీ అండ్ సీఈవో జైరామ్ శ్రీధరన్ మాట్లాడుతూ.. "ఒక లక్ష కోట్ల ఏయూఎం మైలురాయిని అధిగమించడం, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న, సెమీ-అర్బన్ ప్రాంతాల్లోని మా వినియోగదారులు మా పట్ల ఉంచిన నమ్మకానికి నిదర్శనం. మెట్రో నగరాల్లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోనూ రుణాలకు గల మంచి డిమాండ్ కారణంగా ఆంధ్రప్రదేశ్ మాకు ఒక ప్రధాన వృద్ధి మార్కెట్‌గా మారింది. మా ఉనికిని మరింత విస్తరించడంలో భాగంగా మేము సాంకేతికత, డేటా ఆధారిత మదింపు విధానాల ద్వారా దేశవ్యాప్తంగా బాధ్యతాయుత రుణ సేవలను విస్తరించడానికి కట్టుబడి ఉన్నాం" అని పేర్కొన్నారు.

## కరెన్సీ, కమోడిటీ, నగదు, ఈక్విటీ డెరివేటివ్స్ విభాగాల్లో నానోసెకండ్-లెవల్ ఆర్డర్ గుర్తింపును సాధించిన ఎన్ఎస్ఈ

**స్వర్ణసాగరం విజయవాడ**

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా ప్రపంచంలో వాల్యూమ్ ఆధారంగా అతిపెద్ద డెరివేటివ్స్ ఎక్స్ఛేంజీగా గుర్తింపు పొందిన సంస్థ, ఈ నెల 11 నుంచి కరెన్సీ డెరివేటివ్స్, కమోడిటీ డెరివేటివ్స్, క్యాష్ (క్యాపిటల్ మార్కెట్), ఈక్విటీ డెరివేటివ్స్ విభాగాల అంతటా తన 'తక్షణ నిర్ధారణ' ఫీచర్‌ను విజయవంతంగా అమలు చేసింది. ఈ ఆధునిక వ్యవస్థ ద్వారా ఆర్డర్ రసీదు ఇప్పుడు మధ్యస్థ, సగటు పరిశీలనలలో నానోసెకండ్ స్థాయిలో నమోదు అవుతోంది. ఇది మునుపటి సిస్టమ్ స్పందన సమయం అయిన 100 మైక్రోసెకండ్లతో పోలిస్తే గణనీయమైన సాంకేతిక పురోగతిగా నిలిచింది. ఈ మైలురాయి ఎన్ఎస్ఇ వాణిజ్య మౌలిక సదుపాయాల ఆధునీకరణలో కీలక పరిణామాన్ని సూచిస్తుంది. ఇది ప్రపంచ ఎక్స్ఛేంజీ సాంకేతిక పరిజ్ఞానంలో భారతదేశ స్థాయిని మరింత బలోపేతం చేస్తూ, పారదర్శకమైన, సమర్థవంతమైన, ప్రపంచ స్థాయి మూలధన మార్కెట్ వ్యవస్థను నిర్మించాలన్న ఎక్స్ఛేంజీ సంకల్పాన్ని మరింత స్పష్టంగా ప్రతిబింబిస్తుంది.
అంతరాయం లేని సభ్యుల అనుభవం: దశలవారీ సమాంతర అమలు నమూనా ద్వారా, కొత్త ఫ్రేమ్‌వర్క్‌కు మారుతున్న సమయంలో కూడా వాణిజ్య కార్యకలాపాలు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతాయి.

## ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ టాపర్లుగా అన్నాచెల్లెలు

**టాపర్లుగా నిలిచిన టీడీపీ నేత ఏసీ బాబు కుమారుడు, కుమార్తె**



**అవనిగడ్డ, స్వర్ణసాగరం:**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న అన్నాచెల్లి ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ టాపర్లుగా నిలిచారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో చల్లపల్లికి చెందిన మహమ్మద్ కలాం ఎంపీసీ గ్రూపులో 936/1000 మార్కులు, మహమ్మద్ మెహెర్ జహా ఎంపీసీ గ్రూపులో 935/1000 మార్కులు సాధించి కళాశాల స్థాయిలో ఎంపీసీ గ్రూపులో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. వీరిద్దరూ స్వంత అన్నాచెల్లి. వీరు తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు మహమ్మద్ హఫీజుర్ రెహమాన్ కుమారుడు, కుమార్తె. చిన్నతనం నుంచి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న కలాం, మెహెర్ జహా ఇంటర్ ఎంపీసీ ఫలితాలల్లోనూ టాపర్లుగా నిలిచి తమ ప్రతిభను మరోమారు నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా వారిని కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.దొరబాబు, అధ్యాపకులు అభినందించారు.

మీ కలం - సామాజిక బలం RNI No : APTEL/2020/15905
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# “చిన్నారుల” కండరాలను దెబ్బతీస్తున్న “సెల్ ఫోను”





## “8 పోషణ్ పట్వాడా” అవగాహన కార్యక్రమంలో సూచనలు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 15

సెల్ ఫోను వాడకం చిన్నారుల మెదడు కండరాలను దెబ్బతీ స్తుందని మండలంలోని కోడూరు పంచాయతీ పాత పట్టపు పాలెం అంగన్వాడి కేంద్రంలో బుధవారం నిర్వహించిన 8 పోషణపట్వాడా అవగాహన సమావేశంలో ఉపా ధ్యాయులు పేర్కొన్నారు.అంగన్వాడి కేంద్రాలలో06 వయసుగల పిల్లలకు సెల్ ఫోను ఇవ్వడం ద్వారా కండరాలు బలహీనప డతాయని దీనిపై సంబంధిత ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా కూల్ డ్రింక్స్ మిక్సర్లు కురుకురేలు అత్యంత ప్రమాదకరమని వాటిని పిల్లలకు ఇవ్వడం తగ్గించాలని సూచించారు. పోషణ్ పట్వాడా కార్యక్రమం ఈనెల 23 వరకు కొనసాగుతుందన్నారు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహారం చిన్నారులకు గర్భవతులకు బాలింతలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వివరించారు పోషక విలువల ప్రాధాన్యతను గుర్తు చేశారు. ఈఅవగాహన కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ వెంకటేశ్వరరావు పి జగన్నాథం ఎన్ ప్రశాంతి అంగన్వాడి ఉపాధ్యాయులు ఆవుల విజయమ్మ వావిలి ప్రసూన గర్భవతులు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు

# తోటపల్లి గూడూరులో మొదలైన జనగణన శిక్షణ- సందర్శించిన జిల్లా టీమ్





తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 15

జనగణన 2027 కు సంబంధించి మండలంలోని గణకులకు శిక్షణా తరగతులు తోటపల్లి గూడూరు ఎమ్ పి డీ ఓ కార్యాలయంలో బుధవారం నుంచి మొదలైనవి. మూడు బ్యాచ్ లుగా జరుగనున్న ఈ శిక్షణను ఛార్జ్ అధికారి మండల తహశీల్దార్ సుధీర్ మరియు అదనపు ఛార్జ్ అధికారి ఎమ్ పి డీ ఓ వెంకటేశ్వర రావులు నేడు ప్రారంభించారు. 42 మంది గణకులు, 5గురు పర్యవేక్షకులతో కూడిన మొదటి బ్యాచ్ కు సురేష్, భాస్కర్ లు ఫీల్డ్ ట్రైనర్ లుగా వ్యవహరిస్తున్నారు. మండలంలో మొత్తం 98 మంది సచివాలయ సిబ్బంది గణకులుగా, 15 మంది మండల స్థాయి అధికారులు పర్యవేక్షకులుగా తొలిదశ జనగణన అయిన ఇండ్లగణనలో పాల్గొంటున్నారు. ఒకో బ్యాచ్ కు 3 రోజులపాటు శిక్షణ ఇచ్చేలా మొత్తం 3 బ్యాచ్ లుగా వీరిని విభజించారు. నేడు మెదలైన తొలి బ్యాచ్ కు శిక్షణ జరుగుతున్న సమయంలో జిల్లా కలెక్టరు ఆదేశాలతో స్పెషల్ టీమ్ ఆకస్మికంగా వచ్చి శిక్షణా విధానాన్ని మరియు ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా టీమ్ లో ఎస్ వి శ్యాం కుమార్, ఏ ఆశోక్ వర్ధన్, ఎస్ రాహుల్ తదితరులున్నారు.

# “కోడూరు బాలికలు” “మెరికలు”

## 100% ఫలితాలు సాధించిన బాబాసాహెబ్ అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాల

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 15





మండలంలోని కోడూరు బాబాసాహెబ్ అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ ఫలితాలలో 100% సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది సీనియర్ ఇంటర్లో 78 మంది బాలికలు మొత్తం ఉత్తీర్ణత సాధించగా అందులో 59 మంది 900 మార్కులు పొందారు జూనియర్ ఇంటర్లో 79 మందికి 79 పాసైనారు సీనియర్ బైపీసీలో ఎంకరుణ 987 మార్కులు, కే జోత్స్న 987. టీ తేజస్విని 979 మార్కులు సాధించారు. జూని యర్ ఎంపీసీలో జి కావ్య 464 వైష్ణవి 447 మార్కులు తెచ్చారు.
ఉత్తమ మార్కులు సాధించిన గురుకుల కళాశాల అధ్యాపక సిబ్బందికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా సరస్వతీ పూజ కార్యక్రమం

## కార్యక్రమంలో కేర్ టు ఇండియా ట్రస్ట్ బెంగళూరు ఎం. హేమచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం





కాణిపాకం, స్వర్ణ సాగరం ఏప్రిల్ 15

కాణిపాకం మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించబడింది. అందులో భాగంగా విద్యార్థులు సరస్వతి పూజలు నిర్వహించారు సదరు పూజకు జిల్లా విద్యా శాఖాదికారి హాజరై విద్యార్థులు క్రమశిక్షణ చదువుతో పాటు నేర్చుకొంటే వారు ఉన్నత స్థాయికి చేరుతారని తెలియ జేస్తూ ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్య అందుతుందని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరి చదువు సాగించాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో యం.హేమ చంద్రారెడ్డి ఆర్థిక సాహయం తో ఐ లవ్ కేర్ టు ఇండియా ట్రస్టు బెంగుళూరు వారి ఆధ్వర్యలో నిర్మించబడిన అదనపు తరగతి గదిని జిల్లా విద్యా శాఖాదికారి ప్రారంబించారు.అదే విధంగా కాణిపాకం క్లస్టరు ప్రధానోపాధ్యాయులు గోపినాధరెడ్డి పిల్లల గ్రంథాలయ గదిని ప్రారంభించారు అదే విధంగా యం.డి.యం స్టోర్ రూమ్ ను ట్రస్టు ఛైర్మన్ శ్రీమతి నందిని ప్రారంబించారు. సదరు కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి యన్ .రుషేంద్ర బాబు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు, ట్రస్టు సభ్యులు హాజరైనారు. డిఇఓ , ట్రస్టు సభ్యులు మరియు కమిటి సభ్యులు కలిసి ఉత్తమ విద్యార్థులకు మేమొంట లతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఎన్నికైన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు కి శుభాకాంక్షలు

## మోతుకూరి సోమశేఖర్ నాయుడు,పూతలపట్టు నియోజకవర్గం,టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు



ఐరాల, స్వర్ణ సాగరం ఏప్రిల్ 15

ఐరాల దగ్గుమల్ల ప్రసాద రావు భారతదేశపు ఉన్నత ఉద్యోగాలలో ఒకటైన ఐఆర్ఎస్ ఉద్యోగిగా సుదీర్ఘకాలం పనిచేసి తనదైన ముద్ర వేసి విఆర్ఎస్ తీసుకున్న తర్వాత, చంద్రబాబునాయుడు సారథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి చారిత్రాత్మక విజయం సాధించిన సంగతి అందరికీ తెలిసిందే. ఆయనకు టిడిపి పార్టీ ప్రకటించిన జాతీయస్థాయి లిస్టులో సభ్యుడిగా అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై పూతలపట్టు నియోజకవర్గ సీనియర్ నాయకులు మరియు జై కన్స్ట్రక్షన్స్ అధినేత మోత్కూరి సోమశేఖర్ నాయుడు మాట్లాడుతూ అనతి కాలంలోనే చిత్తూరు ప్రజలకు,చిత్తూరు పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి విశిష్ట కృషి చేస్తున్న దగ్గుమళ్ళ ప్రసాదరావు పార్లమెంటులో ఎల్లప్పుడూ చిత్తూరు అభివృద్ధి గురించి గళం ఎత్తుతూ కీర్తిని దేశవ్యాప్తంగా తెలిసేలా కృషి చేస్తున్నారు,అతి తక్కువ కాలంలో ఎక్కువ ప్రజాధరణ పొందిన నాయకుడిగా ఎదుగుతున్న దగ్గుమళ్ళ ప్రసాదరావు బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన కమిటీలలో జాతీయస్థాయిలో పొలిట్ బ్యూరో సభ్యుడుగా ఎన్నికవ్వడం గర్వకారణం,ఆయనకి మా అందరి తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నమని తెలిపారు. భవిష్యత్తులో ఆయన ఉన్నత స్థాయికి చేరుకోవాలని, మరిన్ని పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామనీ, ఒక మంచి నాయకుడికి ఇంత గొప్ప పదవి రావడం కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కి,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కోట ఏ.వి.కే.ఆర్ జడ్పీ హైస్కూల్ ప్లస్ విద్యార్థుల ప్రభంజనం



కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 15

కోట మండలం కోటలోని ఏ.వీ.కే. ఆర్ జడ్పీ హైస్కూల్ ప్లస్ విద్యార్థినీలు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు.సీనియర్ ఇంటర్ బైపీసీలో నందిపాక మహిత 1000 మార్కులకు గాను 980 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.మల్లి శ్రావణి 979,మానికల వాణి 829, మార్కులు సాధించడం జరిగింది. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో పి.జాహ్నవి 881,పి.సుస్రిత 879, కె.నక్షత్ర 874,మార్కులు సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డి.కరుణాకర్ రెడ్డి తెలిపారు.అలాగే సీనియర్ ఇంటర్ ఎంపీసీ నందు 23 మందికి గాను 13 మంది, సీనియర్ ఇంటర్ బైపీసీలో 28 మందికి గాను 18 మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా జూనియర్ ఎంపీసీలో 25 మంది విద్యార్థులకు పదిమంది, జూనియర్ బైపిసి లో 38 మందికి గాను 20 మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు.ఈ నేపథ్యంలో కళాశాల ప్రిన్సిపల్ కరుణాకర్ రెడ్డి,లెక్చరర్లు విద్యార్థినీలను అభినందించారు.

# “మాజీ సీఎం” ను కలిసినవైయస్సార్సీపి సీనియర్ నేత “చిల్లకూరు”



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 15

మండలంలోని పోట్ల పూడి గ్రామానికి చెందిన రైతు కుటుంబీకులు మాజీ ముఖ్యమంత్రి దివంగత వై యస్ రాజశేఖర్ రెడ్డి మాజీ సీఎం వైఎస్ జగన్మో హన్ రెడ్డికి అత్యంత విధే యులు పార్టీ క్రమశిక్షణకు కట్టుబ డిన వైయస్సార్సీపి సీనియర్ క్రియాశీలక నేత మాజీ ఏపీ డైరీ చైర్మన్ చిల్లకూరు సుధీ ర్ రెడ్డి బుధవారం మాజీ సీఎం నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె పర్యటన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా తమ స్వగ్రామం పోట్లపూడిలో విడిది ఏర్పాట్లు చేయడం జరిగింది. మాజీ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డికి అత్యంత సన్నిహితునిగా గుర్తింపు తెచ్చుకున్నారు

# లయన్స్ క్లబ్ అన్నదానానికి విశేష స్పందన



వికోటస్వర్ణ సాగరంఏప్రిల్ 15:

చిత్తూరు జిల్లా వి.కోట మండల పరిధిలో అనేక సేవా కార్యక్రమాలతో ముందుండే అంతర్జాతీయ సేవా సంస్థ నెల వారీగా చేసే అన్నదానంతో మరోసారి తన సేవాభావాన్ని చాటుకుంది. ఏప్రిల్ నెలలో జన్మించినా లయన్ సభ్యుల సహకారంతో వెయ్యిమందికి అన్నదానం చేశామని క్లబ్ అధ్యక్షుడు డా తమీమా ఖాన్ తెలిపారు.కార్యదర్శి ఇంద్రేష్ మాట్లాడుతూ అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పదని, ఆకలితీర్చడం ఎంతో సంతృప్తి నిస్తుందని అన్నారు. కోశాధికారి సాదత్ మాట్లాడుతూ యథావిధిగా 15 వ తేదీ స్థానిక వైఎస్ఆర్ వాణిజ్య సముదాయం వద్ద నిర్వహించిన హంగర్ రిలీఫ్ సర్వీస్ కార్యక్రమానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ధీరజ్ ,నాగరాజేంద్ర, వైస్ ప్రెసిడెంట్ తుకారాం, లోకేష్ , కుమార్ ఆచారి, ఇలియాజ్ , శ్రీనివాసులు ,నాగరాజు ,సుబ్బారెడ్డి,మురుగేష్ , సురేష్, రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# "ఎస్తేరమ్మ/ఎక్సలెంట్" " నీవమ్మ,"

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలలో 100% విజయకేతనం

## బాలికల తల్లిదండ్రుల అభినందనలు



**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 15**

మండలంలోని కోడూరు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలోఇంటర్ ఫలితాలు 100% సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ అధ్యాపక సిబ్బందికి కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న బాలికల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్తేరమ్మ విధి నిర్వహణలో నిబంధనలు పాటిస్తూ అధ్యాపక సిబ్బందిని సమన్వయం చేసుకొని బాలికలకు ప్రత్యేకవిద్యాబోధన ద్వారా బాలికల్లో స్ఫూర్తిని కలిగించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించగలిగారు మండల స్థాయిలో ఈ కళాశాల ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయం

# వైభవంగా ప్రదోషకాల పూజ

## నందీశ్వరుడికి ఏకకాలంలో ప్రత్యేక అభిషేకాలు

## నందీశ్వరుడికి పూజలు నిర్వహిస్తున్న శేఖర్ స్వామి



**కాణిపాకం, స్వర్ణ సాగరం ఏప్రిల్ 15**

ఏకకాలంలో నంది సూర్యుడికి ప్రత్యేక అభిషేకాలు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయము నందు బుధవారం సాయంత్రం ప్రదోషకాల పూజ సందర్భంగా వైభవంగా స్వామివారి మూలవిరాట్ మరియు నందీశ్వరుడుకి ఏకకాలంలో ప్రత్యేక అభిషేకములు, మరియు ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపర్డెంట్ కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# జువ్వలదిన్నె సభకు పోటెత్తిన మనబోలు మండల వైసీపీ నాయకులు






**మనుబోలు స్వర్ణసాగరం :**

కావలి మండ లంలోని జువ్వలదిన్నె లో జరిగే వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పర్యటనకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మనుబోలు వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. జువ్వల దిన్నె లో జగన్మోహన్ రెడ్డి ఫిషింగ్ హార్బర్ లో మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. ఈ పర్యటనకు మండలం నుంచి భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దాసరి భాస్కర్ గౌడ్ మన్నెమాల సాయి మోహన్ రెడ్డి ముంగర రవీంద్రరెడ్డి ఉచ్చూరుకావలి మండలంలోని జువ్వలదిన్నె లో జరిగే వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పర్యటనకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మనుబోలు వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. జువ్వల దిన్నె లో జగన్మోహన్ రెడ్డి ఫిషింగ్ హార్బర్ లో మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. ఈ పర్యటనకు మండలం నుంచి భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దాసరి భాస్కర్ గౌడ్ మన్నెమాల సాయి మోహన్ రెడ్డి ముంగర రవీంద్రరెడ్డి ఉచ్చూరు కమలాకర్ రెడ్డి ఆవుల తులసీరామ్ యాదవ్ కోటేశ్వరరావు గౌడ్ దాసరి మహేంద్ర వర్మ తుపాకుల గిరి పరిమళ శివరామకృష్ణ కనిమల మల్లికార్జున్ బళ్ళ శేఖర్ యనమల అంకయ్య చల్ల శ్రీనివాసులు నవకోటి మజింద్ర మహిళలు అభిమానులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. కమలాకర్ రెడ్డి ఆవుల తులసీరామ్ యాదవ్ కోటేశ్వరరావు గౌడ్ దాసరి మహేంద్ర వర్మ తుపాకుల గిరి పరిమళ శివరామకృష్ణ కనిమల మల్లికార్జున్ బళ్ళ శేఖర్ యనమల అంకయ్య చల్ల శ్రీనివాసులు నవకోటి మజింద్ర మహిళలు అభిమానులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

# వడదెబ్బను నివారించడంపై అవగాహన కార్యక్రమం





**కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనరసమ్మ, పూర్ణలత**

**ఐరాల, స్వర్ణ సాగరం ఏప్రిల్ 15**

బుధవారం ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మొరంపల్లి సచివాలయంలో భాగంగా ఎఫ్ డి పి ప్రోగ్రాం లో వైద్యాధికారి డాక్టర్ కె.వి. పూర్ణలత రోగులను పరీక్షించి తగినన్ని మందులను ఇవ్వడం జరిగింది. మొరంపల్లె మరియు చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలకు వడదెబ్బను గూర్చి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, నివారణ చర్యలను గూర్చి గ్రామస్తులకు వివరించారు చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలకువివరించాలి అని పిలుపు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి టి ఎస్ హర్షిత ఎఎన్ఎమ్ గౌరమ్మ మరియు ఆశా కార్యకర్తలు 104 డీఈఓ మనోజ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు ,మధ్యాహ్నం పాలకల సచివాలయంలో ఎఫ్డిపి కార్యక్రమంలో భాగంగా డాక్టర్ జి ఎస్ లక్ష్మి నరసమ్మ పాలకల చుట్టుపక్కల ఉన్న రోగులను పరీక్షించి నిర్ణితమైన చికిత్సను మరియు మందులను అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బీపీ షుగర్ పేషెంట్లు చికిత్సను తీసుకున్నారు ఇదే కార్యక్రమంలో ఆయుష్ డిపార్ట్మెంట్ నుంచి డాక్టర్ డి వాణి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలకు అవగాహన అందించే దానికి వీలుగా ఒక పుస్తకాన్ని అందించడం జరిగింది, ఆ పుస్తకాలను ఆశ కార్యకర్తలకు డాక్టర్ అందించి గ్రామంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యపరమైన సలహాలు సూచనలు అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మెయిల్ హెల్త్ అసిస్టెంట్ మునిరత్నం ఎంఎల్హెచ్పి కరిష్మా ఏఎన్ఎం మోహన మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు 104 డీఈవో మనోజ్ కుమార్ మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తీపలపూడి దయాకర్ వర్ధంతి సందర్భంగా పేదలకు పండ్లు మజ్జిగ అన్నదాన వితరణ







**కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 15**

కోట మండలం కోట దళితవాడకు చెందిన స్వర్గీయ తీపలపూడి దయాకర్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శివప్రసాద (బబ్లు) వారి కుటుంబ సభ్యులు బుధవారం 100 మంది ఉపాధి హామీ కూలీలకు ప్రస్తుత వేసవికాలంలో మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని కూలీల ఆరోగ్య దృష్ట్యా ఫ్రూట్ సలాడ్,మజ్జిగ ప్యాకెట్లను ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతంలో పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. అనంతరం మధ్యాహ్నం కోట ఆర్.టి.సి బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద శివ ప్రసాద్ కోట దళితవాడ యువత షామియానాను ఏర్పాటు చేసి కీ.శే తీపలపూడి దయాకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తన తండ్రి జ్ఞాపకార్థం వంద మంది నిరుపేదలకు అన్నం బాక్స్ లను,మజ్జిగ బాటిల్ లను పంపిణీ చేసి జన్మనిచ్చి కష్టపడి పెంచి చదివించిన తండ్రిపై తనకున్న ప్రేమ ఆప్యా యతను శివప్రసాద్ చూపించాడు.ప్రతీ సంవత్సరం తన తండ్రి జ్ఞాపకార్థం యువతకు క్రికెట్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి నగదు బహుమతులు,ప్రోత్సాహ బహుమతులు అందించి యువత ప్రోత్సహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఈ నేపథ్యంలో తమ తండ్రిపై ఉన్న మమకారాన్ని స్తోమతకు మించి పలు సేవా కార్యక్రమాలతో నిరూపిస్తు అందరికి ఆదర్శంగా నిలుస్తున్న శివప్రసాద్ (బబ్లు) వారి కుటుంబ సభ్యులను ఉపాధి హామీ కూలీలు స్థానిక ప్రజలు అభినందిస్తూ శివ ప్రసాద్ చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో శివ కుటుంబ సభ్యులు దళితవాడ యువత ఉన్నారు.

# విద్యా విజయ విహంగంలో మరో విజయ తిలకం

**తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 15 (స్వర్ణ సాగరం):**






మండలంలోని నాయుడు దశరథ రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత విజయధ్వజం ఆవిష్కరించి, విద్యా ప్రస్థానంలో మరో విజయ తిలకాన్ని అందుకుంది. ప్రభుత్వ విద్యాసంస్థలన్నీ జ్ఞాన మందిరాలేనని, పట్టుదల అనే తపస్సు, కృషి అనే యజ్ఞం ఉంటే విద్యార్థులు విజయ శిఖరాలను అధిరోహించగలరని ఈ ఫలితాలు స్పష్టం చేశాయి. గ్రామీణ నేలలో మొలకెత్తిన ఈ ప్రతిభా పుష్పాలు సువాసనలతో తల్లిదండ్రులకు కీర్తి కిరీటాలు అందించాయి.ద్వితీయ సంవత్సరంలో గణిత శాస్త్ర విభాగానికి చెందిన మనుబోలు సుప్రజ 1000 మార్కులకు 958 మార్కులు సాధించి కళాశాల కిరీట రత్నంగా వెలుగొందారు. బత్తుల సుచరిత 943 మార్కులతో, హేమలత 903 మార్కులతో తమ ప్రతిభా జ్యోతిని ప్రగల్భంగా వెలిగించారు. వాణిజ్య విభాగంలో కావలి ఆశా 778, కత్తి మధుప్రియ 750, పూజిత 690 మార్కులు సాధించి విద్యా రంగంలో తమ ప్రతిభా ముద్రను ముద్రించారు. ఈ విద్యా యజ్ఞంలో ద్వితీయ సంవత్సరంలో 92.07 శాతం విజయ సింహాసనం అధిరోహించడం విశేషంగా నిలిచింది.ప్రథమ సంవత్సరంలోనూ విద్యార్థులు తమ ప్రతిభా తేజస్సును చాటారు. గణిత శాస్త్రంలో పల్లవి 371 మార్కులతో ముందంజలో నిలిచి విజయ ద్వారాన్ని తెరిచారు. అనిరుధ్ 362, లోకేష్ 338 మార్కులతో తమ ప్రతిభా సామర్థ్యాన్ని ప్రదర్శించారు. జీవశాస్త్ర విభాగంలో తేజస్విత 359 మార్కులతో అగ్రస్థానాన్ని అలంకరించగా, వనజ 314, విష్ణుప్రియ 307 మార్కులతో ప్రథమ శ్రేణి విజయాలను సాధించారు. మొత్తం మీద ప్రథమ సంవత్సరంలో సుమారు 80 శాతం విజయ వర్ధిని విరాజిల్లింది.ఈ విజయ గాథపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందోత్సాహాలతో మురిసిపోయారు. ప్రభుత్వ కళాశాలలు కూడా విద్యా క్షేత్రంలో విజయ యజ్ఞవేదికలేనని, సద్విద్య అనే దీపం సరైన మార్గదర్శకత్వంతో వెలిగితే భవిష్యత్తు సుసంపన్నమవుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల విశ్వాసం, విద్యార్థుల కృషి కలిసొస్తే ఇలాంటి విజయ గాథలు మరింత విస్తరించగలవని, ఈ ఫలితాలు సమాజానికి స్ఫూర్తి దీప్తిలా నిలుస్తాయని అన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చడమే అన్న క్యాంటీన్ ఏర్పాటు



**స్వర్ణ సాగరం రామకుప్పంఫిబ్రవరి 15**

నూతనంగా నిర్మించిన అన్న క్యాంటీన్‌ను రామకుప్పం లో కూటమినేతలు ప్రారంభించారు.

ప్రతి పేదవాడికి కేవలం రూ.5కే నాణ్యమైన, పౌష్టికాహార భోజనం అందించాలనే లక్ష్యంతో ఈ అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు నేతలు తెలిపారు. సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి కడుపునిండా భోజనం అందించాలనే ఉద్దేశంతో ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రదేశంలో ఈ సదుపాయాన్ని కల్పించినట్లు పేర్కొన్నారు.అన్న క్యాంటీన్ ప్రారంభం అనంతరం నేతలు పేద ప్రజలు భోజనం చేశారు., వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల సంక్షేమమే తమ ముఖ్య లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వికోటలో ఘనంగా నారీశక్తి వందన్ ర్యాలీ




**వికోట స్వర్ణ సాగరం ఏప్రిల్ 15**

చిత్తూరు జిల్లా వి.కోటమండల కేంద్రమైన వికోటలో జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు కవితారాజు ఆధ్వర్యంలో నారీశక్తి వందన్ బిల్లు అవగాహన ర్యాలీ జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రియతం ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రపంచంలో ఎక్కడలేని విధంగా ఉభయసభల్లో ప్రవేశపెడుతున్న మహిళల సాధికారతకు తోడ్పడే "మహిళా బిల్లు- నారీ శక్తి వందన్" గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.బాలికల పాఠశాల నుంచి అంబేద్కర్ సర్కిల్ దాకా పాఠశాల- కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. బిల్లు ఆవశ్యకతపై అందరితో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఉపాధ్యాయులు , మహిళా మూర్తులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# కృష్ణపట్నం పోర్ట్ ను సందర్శించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి





**ముత్తుకూరు.. స్వర్ణ సాగరం**

బుధవారం అదాని కృష్ణపట్నం పోర్ట్ ను స్వయంగా పరిశీలించిన పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.ఈ సందర్భంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలతో, సీఈ రాఘవరావు, పోర్టు ప్రతినిధులతో కలిసి షిప్ లో ప్రయాణించిన మంత్రి. పోర్టు మొత్తం పర్యవేక్షించడంతో పాటు పోర్టుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి కృష్ణపట్నం పోర్టు కార్యకలాపాల విస్తరణ, కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణ మరియు మౌలిక సదుపాయాల కల్పనపై వంటి అంశాలపై చర్చించిన మంత్రి ఎగుమతి -- దిగుమతి సామర్థ్యం పెంచే విధంగా పోర్టు విస్తరణ పనులు చేపట్టాలని సూచించిన మంత్రి పోర్టు కార్యకలాపాలు పెరగడం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేసిన మంత్రి..

# కనిగిరి ఆర్‌టీసీ డిపోలో శుద్ధ జల కేంద్రం ప్రారంభం





**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 15**

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో కనిగిరి ఆర్‌టీసీ డిపోలో బీద మస్తాన్ రావు చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రం ను బుధవారం ఏ పి యస్ ఆర్ టి సి నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడం ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఎంతో అవసరమని తెలిపారు. ఈ శుద్ధ జల కేంద్రం ద్వారా ఆర్‌టీసీ డిపోకు వచ్చే ప్రయాణికులు, సిబ్బంది సురక్షితమైన నీటిని వినియోగించుకోగలరని తెలిపారు.కనిగిరి ఆర్‌టీసీ డిపోలో ఏర్పాటు చేసిన ఈ శుద్ధ జల కేంద్రం ప్రయాణికులు, సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ నీటిని ఆదా చేస్తూ, ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా అన్ని డిపోలు అభివృద్ధి చేయుటలో ప్రయాణికులకు సౌకర్యాలు సహకారాలు అందించడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం మాట్లాడుతూ కనిగిరి ఆర్‌టీసీ డిపోకు రోజూ వచ్చే ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని బీద మస్తాన్ రావు చారిటబుల్ ట్రస్ట్ అందించిన సహకారం అభినందనీయమని అన్నారు.ఈ కేంద్రం ద్వారా సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి రావడం వల్ల ప్రయాణికులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని ప్రజలు ఈ సదుపాయాన్ని జాగ్రత్తగా ఉపయోగించి, నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.అనంతరం భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వారోత్సవాలు లో భాగంగా ఉద్యోగులను, శానిటేషన్ సిబ్బందిని, హమాలీలను, గ్యారేజ్ సిబ్బందిని ఘనంగా సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో కనిగిరి, పామూరు పట్టణ బి జె పి నాయకులు,డిపో ఉద్యోగులు,ఆర్ టి సి వివిధ విభాగాల సిబ్బంది,ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి శుభాకాంక్షలు



**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 15**

తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన శ్రీ నారా లోకేష్ గారికి కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.యువ నాయకత్వానికి పెద్దపీట వేస్తూ గౌరవ ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయం అత్యంత సముచితమైనదని ఆయన హర్షం వ్యక్తం చేశారు. శ్రీ నారా లోకేష్ డైనమిక్ నాయకత్వంలో పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అదేవిధంగా,పార్టీలో నూతన బాధ్యతలు చేపట్టిన పలువురు కీలక నాయకులకు డా. ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సేవలందిస్తూ టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎంపికైన శ్రీ నూకసాని బాలాజీ కిఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్‌గా కొనసాగుతూ టీడీపీ జోనల్ కోఆర్డినేటర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన శ్రీ దామచర్ల సత్య కి ప్రభుత్వ విప్, కుప్పం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఖఖణూ) ఛైర్మన్, గౌరవ ఎమ్మెల్సీగా విశేష సేవలందిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కి ఆయన హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ నలుగురు నాయకులు తమ అపార అనుభవంతో, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, సరికొత్త వ్యూహాలతో పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసి, తెలుగుదేశం పార్టీని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆకాంక్షించారు.

# 52%తో ఇంటర్మీడియట్ ఫలితాలు



**స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన ఇంటర్మీడియట్ ఫలితాలలో 52% విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణయ్య తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీ లో ఎన్ శ్రావణి 422/470 బైపీసీ లో లాస్య 391/455 మార్కులతో ఉత్తీర్ణత, రెండవ సంవత్సరం ఎంపీసీ లో. బి.సౌమ్య 690/1000, బైపీసీలో అంకమ్మ 862/1000 ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. పెట్టిన రెండవ సంవత్సరములోనూ మంచి మార్కులతో విద్యార్థుల మార్కులతో ఉత్తీర్ణతలు అయినట్లు వారు తెలిపారు.

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి ని పెరుమండ్ల చరణ్ గౌడ్ కు ఇవ్వాలి

## యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అశ్విక్

**స్వర్ణసాగరం డోర్నకల్ ఏప్రిల్ 15**




మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవికి యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎన్ ఎస్ యు ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ పెరుమాండ్ల చరణ్ గౌడ్ ను నియమించాలని యువజన కాంగ్రెస్ డోర్నకల్ అసెంబ్లీ కార్యకర్త మొహమ్మద్ అశ్వాక్ డిమాండ్ చేశారు.శ్రీ పెరుమాండ్ల చరణ్ గౌడ్ 2011 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ,ఎన్ ఎస్ యు ఐ మరియు యువజన కాంగ్రెస్‌లో వివిధ కీలక పదవులు నిర్వహించారు. విద్యార్థి సమస్యలు, నిరుద్యోగ యువత సమస్యలు, సామాజిక న్యాయం కోసం అనేక పోరాటాలు నిర్వహించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యలపై, విద్యార్థుల సమస్యలపై అనేక ఉద్యమాలు చేపట్టి కేసులు ఎదుర్కొన్నారు. అలాగే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై దేశ రాజధాని ఢిల్లీ స్థాయిలో కూడా అనేక నిరసనల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. బీసీ వర్గానికి చెందిన నాయకుడిగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన నాయకుడిగా శ్రీ పెరుమాండ్ల చరణ్ గౌడ్ కు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి ఇవ్వడం సముచితమని మొహమ్మద్ అశ్వాక్ పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, యువతను పార్టీ వైపు ఆకర్షించడానికి, గ్రంథాలయ వ్యవస్థ అభివృద్ధికి శ్రీ చరణ్ గౌడ్ సేవలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఉన్నత నాయకత్వం వెంటనే స్పందించి మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని శ్రీ పెరుమాండ్ల చరణ్ గౌడ్ కి కేటాయించాలని యువజన కాంగ్రెస్ దోర్నకల్ అసెంబ్లీ కార్యకర్త మొహమ్మద్ అశ్వాక్ డిమాండ్ చేశారు.

# డోర్నకల్ మున్నేరు బ్రిడ్జ్ మూలమలుపు వద్ద చెట్ల కొమ్మల తొలగింపు...

## "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా చర్యలు

**స్వర్ణసాగరం డోర్నకల్, ఏప్రిల్ 15**



మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా, డోర్నకల్ మున్నేరు బ్రిడ్జ్ వద్ద ఉన్న ప్రమాదకర మలుపులో చెట్ల కొమ్మలను తొలగించారు. సీఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ చర్యలతో రహదారి వద్ద విజన్ స్పష్టంగా మారింది.గ్రామీణ రహదారులు మరియు మహబూబాబాద్–-ఖమ్మం కనెక్టివ్ రోడ్‌ను కలిపే ఈ ప్రదేశంలో మలుపు వద్ద స్పష్టత లేకపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదాల అవకాశాలను తగ్గించేందుకు ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. చెట్ల కొమ్మలు తొలగించడంతో ప్రస్తుతం మలుపు వద్ద రహదారి స్పష్టంగా కనిపిస్తూ, వాహనదారులకు సురక్షిత ప్రయాణం సులభమైంది. అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా రహదారి భద్రతపై మరింత అవగాహన కల్పించడమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉత్తమ ఫలితాలు

## - ప్రిన్సిపాల్ ఆర్ లావణ్య

## ప్రైవేట్ కాలేజీని మరిపించిన ప్రభుత్వ జూనియర్ కాలేజ్




**మనుబోలు, స్వర్ణ సాగరం:**

మనుబోలు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉత్తమ రిజల్ట్స్ ను విద్యార్థులు సాధించారు. ప్రైవేట్ కాలేజీని దీటుగా ఇక్కడ విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం విశేషం. మంచి రిజల్ట్స్ తీసుకొచ్చిన కాలేజీ ప్రిన్సిపాల్ లెక్చరర్లను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఫస్ట్ ఇయర్లో 82.35% సెకండియర్ లో 94% రిజల్ట్స్ రావడం విశేషం. ఫిబ్రవరి 23 నుండి మార్చ్ 18 వరకు ఇక్కడ పబ్లిక్ పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీకి మంచి రిజల్ట్స్ రావడం పట్ల జిల్లా వ్యాప్తంగా మనుబోలు జూనియర్ కాలేజీకి ప్రశంసలు లభిస్తున్నాయి. ఇంటర్ ఫలితాలు బుధవారం ఉదయం 10:30కు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. రిజల్ట్స్ వస్తుంది తెలిసి అనేకమంది విద్యార్థిని విద్యార్థులు టెన్షన్కు గురి అయ్యారు. అనేకమంది తమ ఇష్ట దైవానికి మొక్కుకొని ప్రార్థనలు ఫలించాయి. ఇంటర్ సెకండియర్ లో ఎంపీసీలో ఏకేంద్ర. బైపిసి లో పి అక్షయ్.సీ.ఇ సీలో ఎన్ భవాని.ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యారు. అలాగే ఇంటర్ ఫస్టియర్ లో ఎంపీసీలో మౌనిష్. బైపీసీలో స్రవంతి. సీఈసీలో హర్షవర్ధన్ ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణులయ్యారు. ప్రిన్సిపల్ లావణ్య మేడం లెక్చరర్లు విద్యార్థుల బోధనలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ఉత్తమ ఫలితాలు సాధించారు.

# మాజీ సీఎం జగన్ ను కలిసిన చిందేపల్లి



**పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 15.**

మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం ఆ పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చిందేపల్లి మధుసూదన్ రెడ్డి తాడేపల్లి పార్టీ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిందేపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా తమ వంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. చంద్రబాబు సర్కారు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి రాజకీయ జిమ్మిక్కులు చేస్తున్నట్లు ఆరోపించారు. రాష్ట్రంలోని కూటమి నేతలంతా మట్టి, గ్రావెల్, ఇసుక తదితర ప్రకృతి సంపదను దోచుకోవడమే కాకుండా ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నట్లు విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా జగనన్నను మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం కోసం ఎదురుచూస్తున్నట్లు వెల్లడించారు.

# ఎంపీటీసీని పరామర్శించిన ఎంపీపీ పోలంరెడ్డి



**పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 15.**

మండలంలోని రోసనూరు ఎంపీటీసీ తుపాకుల సుజాతను స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. సుజాత అత్తమ్మ అయిన తుపాకుల లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందింది. దాంతో రోసునూరు గ్రామంలోని సుజాత నివాసానికి వెళ్లి లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవిరెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నెంబర్ మోహన్, వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు వేంపల్లి సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

# .తాత్కాలికంగ రేణిగుంట వారపు సంత మార్చే ప్రణాళిక

## రైల్వే బ్రిడ్జి మరమ్మత్తుల కారణంగా

## బాలికల ఉన్నత పాఠశాల ఎదురుగా ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద



**రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 15**

రేణిగుంట రైల్వే బ్రిడ్జి మరమ్మత్తుల కారణంగా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టడంతో, శనివారం జరిగే వారపు సంతను తాత్కాలికంగా మార్పు చేయాలని అధికారులు నిర్ణయించారు. ట్రాఫిక్ మళ్లించిన మార్గంలోనే సంత నిర్వహిస్తే ద్విచక్ర వాహనదారులు, వ్యాపారులు మరియు పట్టణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశముందని గుర్తించారు.ఈ నేపథ్యంలో, బాలికల ఉన్నత పాఠశాల ఎదురుగా రేణిగుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద వారపు సంతను నిర్వహించేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ నిర్ణయంపై ఎంపీడీవో రవిచంద్ర, సర్కిల్ ఇన్స్పెక్టర్ జయచంద్ర, పంచాయతీ సెక్రటరీ రమేష్, టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా కలిసి సంత ప్రదేశం మరియు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. సంతలో పాల్గొనే రైతులు, అంగళ్లు పెట్టుకునే వ్యాపారులు, ద్విచక్ర వాహనదారులు మరియు స్థానిక ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఈ శనివారం నుంచే తాత్కాలికంగా సంతను ఫ్లైఓవర్ కింద నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పట్టణ ప్రజలు, సంతకు వచ్చే వ్యాపారులు మరియు కొనుగోలుదారులు ఈ మార్పును గమనించి సహకరించాలని అధికారులు కోరారు. ఈ పర్యటనలో ఎస్సై ధర్మారెడ్డి, టిడిపి నాయకులు పుష్పనాదం, కన్నారెడ్డి, మాజీ సర్పంచ్ జ్యోతినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇంటి పట్టాలు కోరిన జిల్లా అధ్యక్షుడు శివమూర్తి

### లెజెండ్ తాసిల్దార్ శ్యాంప్రసాద్ కు ఘన సన్మానం



**రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 15**

రేణిగుంట మండలంలోని అర్హులైన జర్నలిస్టులకు ఇంటి పట్టాల మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఏపీఎంఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివమూర్తి ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ శ్రీకాళహస్తి డివిజన్ అధ్యక్షులు, రేణిగుంట లెజెండ్ తాసిల్దార్ శ్యాంప్రసాద్ ను కోరారు. రేణిగుంట తాసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్యాంప్రసాద్ ను బుధవారం ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు శివమూర్తి, రేణిగుంట ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, జర్నలిస్టులు, రమేష్, మధు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివమూర్తి మాట్లాడుతూ మంచి మనసున్న అధికారి చాణుక్యులు పేద ప్రజల పక్షపాతి రేణిగుంట తాసిల్దార్ గా శ్యాంప్రసాద్ బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. రేణిగుంట మండలంలోని రెవెన్యూ సమస్యలపై తాసిల్దార్ కు అవగాహన ఉందని ప్రజలకు చక్కని పరిష్కార మార్గం చూపగలరని ఆకాంక్షించారు. మండలంలోని ప్రజలకు సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. మండలంలోని రెవెన్యూ సమస్యలతో పాటు మండలంలోని అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని తాసిల్దార్ ను కోరారు. తాసిల్దార్ శ్యాంప్రసాద్ బాధ్యతలు చేపట్టడంతో మండలంలోని ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రముఖులు ఆయనను ఘనంగా సన్మానించి సత్కరించారు

## కురవి మండలం సూధనపల్లి పాఠశాలలో చైల్డ్ రోడ్ సేఫ్టీ యాక్టివిటీస్ నిర్వహణ

**స్వర్ణ సాగరం దోర్నకల్ ఏప్రిల్ 15**



కురవి మండలం సుధనపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధువారం చైల్డ్ రోడ్ సేఫ్టీ ఆక్టివిటీస్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్ )అయిన శ్రీ ధరావత్ వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకన్న మాట్లాడుతూ పాఠశాల లోని ఉపాధ్యాయులు అందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, విద్యార్థుల పేరెంట్స్ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, స్కూలుకు సమీపంలో రోడ్డుపై స్కూల్ జోన్ అని సైన్ బోర్డు ఏర్పాటు చేయడం గురించి, గ్రామపంచాయతీ వారి సహకారంతో స్కూలుకు సమీపంలోని రోడ్డు మీద స్పీడ్ బ్రేకర్స్ /కలర్ లైన్స్ కానీ ఏర్పాటు చేయడం, పార్కింగ్ ఏరియాలో ట్రాఫిక్ రూల్స్ కు సంబంధించిన డిస్ప్లే ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ సింబల్స్ పై విద్యార్థులకు అవగాహన కలిగించడం, స్కూల్ బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్స్ తప్పనిసరిగా ఉంచి డ్రైవర్స్ తరచుగా అలర్ట్ చేయడం, టు వీలర్ ,ఫోర్ వీలర్స్ డ్రైవింగ్ లో పాటించవలసిన ముఖ్యమైన సూచనల గురించి,రోడ్డు సేఫ్టీ క్లబ్ లను ఏర్పాటు చేయడం గురించి వివరించడం జరిగింది.అలాగే ప్రార్థన సమయంలో విద్యార్థులతో రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ను కలగజేయడంలో భాగ ంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్, స్కిట్స్ ,పోస్టర్, మేకింగ్ వంటి వివిధ రకాల ఆక్టివిటీస్ ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలు గు ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్ కుమార్, ఎండి .అంజద్ పాషా, గాండ్ల బాలరాజు, బి. సరోజ, వి.శుభ, కే. సారంగం ,ఏ .ప్రగతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎల్లమశెట్టి ధనమ్మ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మరో..మదర్ థెరీసా గా నిలిచిన... - ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ ..



**గంగాధర నెల్లూరు: (శ్రీరంగరాజపురం): స్వర్ణ సాగరం: ఏప్రిల్ 15 :**

ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ గంగాధర నెల్లూరు మండల కేంద్రలో బుధవారం అన్నా క్యాంటీ న్ ప్రారంభోత్సవం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన ప్రజలకు ఒక్కసారిగా ఎమ్మెల్యే థామస్ లో ఇంత సేవా దృక్పథం కలిగి ఉన్నారా అని కోణంలో.. చూస్తూ ఉండిపోయారు. కారణం ఏమంటే అన్న క్యాంటీన్ ప్రారంభం సందర్భంగా.. ఈ కార్యక్రమానికి వికలాంగులు హాజరయ్యారు. ఎమ్మెల్యే వారి చేతుల మీదుగా వారికి తినిపించారు. దీంతో హాజరైన నాయకులతోపాటు.. ప్రజలు, ఎమ్మెల్యే థామస్ మరో మదర్ థట?రీసా నిలిచారని కొనియాడారు.

## వడదెబ్బ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు





**స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ**

వేసవి కాలంలో వడదెబ్బ నుండి ఉపశమనం పొందాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి ,డాక్టర్ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు సూపర్డెంట్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం కూలీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చెరువు వద్ద జరిగేటటువంటి ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించడం జరిగింది.ఉష్ణోగ్రతలు సాధారణ ఉష్ణోగ్రతల కన్నా 40 డిగ్రీస్ ఫారం హిట్ రావడం ద్వారా మన శరీరంలో ఉష్ణోగ్రతను నియంత్రించేటటువంటి విభాగము దెబ్బతిని తద్వారా తీవ్రమైన తలనొప్పి నీరసము తల తిరగడం వాతులు విరేచనాలు వీటితో పాటు శరీరము వేడెక్కి శరీరంలో ఉండేటటువంటి లవణాలు కోల్పోవడం ద్వారా శరీరము డీ హైడ్రేషన్ జరిగి ఈ వడదెబ్బ తగిలేటటువంటి అవకాశం ఉంటుంది.కాబట్టి ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు పది గంటల పైన నాలుగు గంటల లోపల ఎండన పడకుండా ఉపాధి హామీ వారు ఆరు గంటల నుండి పది గంటల లోపల వారి పని ముగించుకోవడం అలాగే పొలము పనికి వెళ్లేవారు తొందరగా పని ముగించుకుని ఎండ బారిన పడకుండా, నీరు ఎక్కువగా తీసుకుంటూ పండ్ల రసాలు నిమ్మరసము మజ్జిగ అన్నము వార్చినటువంటి గెంజి పప్పు ఉడకపెట్టినటువంటి నీరు తీసుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చు.ప్రాథమిక ఆరోగ్యము కేంద్రం ద్వారా లభించేటటువంటి ఓఆర్ఎస్ ప్యాకెట్లలోని పౌడర్ ను ఒక లీటర్ నీటిలో కలిపి కొద్ది కొద్దిగా తీసుకోవడం ద్వారా శరీరంలో నుండి కోల్పోయినటువంటి లవణాలను తిరిగి పొంది వడదెబ్బ తగలకుండా కాపాడుకోవచ్చు.అలాగే ప్రతి ఒక్కరూ దాహం వేసేంతవరకు వేచి ఉండకుండా గంటకు ఒక గ్లాస్ నీరు తాగుతూ ఉండాలి. ఈ ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రతి ఆరోగ్య కేంద్రంలోనూ ఆశ వద్ద ఏఎన్ఎం వద్ద ఉచితముగా లభిస్తుందని కాబట్టి దీనిని సద్వినియోగం చేసుకుని ఈ ఎండాకాలంలో వడదెబ్బ నుండి రక్షణ పొందాలని తెలపడమైనది. ఉపాధి హామీ పని వారందరికీ ఈ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు..

## ఓం శక్తి అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ

**పూతలపట్టు స్వర్ణసాగరం ఏప్రిల్**

పూతలపట్టు మండల పరిధిలో గల బత్తలవారిపల్లి గ్రామంలోని ఓం శక్తి అమ్మవారి కి వైసిపి రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి జగదీశ్వర్రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు ఆలయ నిర్మాణం జరిగి నాలుగో వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తుల పెద్ద ఎత్తున అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేసి అభిషేకాలు పూజలు నిర్వహించారు గ్రామ పరిధిలోని నాలుగైదు గ్రామాలు చెందిన ప్రజల భక్తులు భారీ ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు పవన్ సత్యమ్మవారికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు మూడు రోజులపాటు పూజా కార్యక్రమాలు జరుగుతాయని గ్రామస్తులు తెలిపారు పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సురేష్. మోహన్ బత్తల వారి



పల్లి యూత్ మరియు పూతలపట్టు మండల కోఆప్షన్ నెంబర్



ఖాదరవల్లి ఆకనాబట్టు మాజీ సర్పంచ్ ఎంఎస్ మనీ షణ్ముగం. బాలాజీ. అమర్నాథ్ .గురునాథ్ సయ్యద్ భాష హిమచంద్ వినాయక క్రిష్ణంద్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సభకు ప్రజా ప్రతినిధుల గైర్హాజర్ పై చింతించిన ఎంజీ రెడ్డి

**రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 15**



రేణిగుంట గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం నిర్వహించిన గ్రామసభకు గ్రామ ప్రజల హాజరు చాలా తక్కువగా ఉండటం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని, గ్రామాభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలు చర్చించే ఈ సభకు ప్రజలు రాకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసే పరిస్థితని, గ్రామసభ అనేది ప్రతి గ్రామస్థుడి హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడాని, గ్రామంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారం ఇవన్నీ గ్రామసభ ద్వారానే జరుగుతాయిని, అలాంటి ముఖ్యమైన వేదికకు ప్రజలు హాజరు కాకపోవడం అత్యంత విచారకరం.ప్రజలు హాజరు కాకపోవడానికి అవగాహన లోపం ఒక ప్రధాన కారణంగా కనిపిస్తోందని, అందువల్ల గ్రామస్థులకు గ్రామసభ ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ఇదే సమయంలో, గ్రామసభలకు ప్రజలను రప్పించే బాధ్యత సంబంధిత అధికారులపైనా ఉంటాదని, గ్రామసభ తేదీ, సమయం, ప్రాముఖ్యత గురించి ముందుగానే స్పష్టమైన సమాచారం ఇవ్వడం, ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకోవడం అధికారుల కర్తవ్యమని, అలాగే, గ్రామాభివృద్ధికి సంబంధించిన ఇటువంటి కీలక అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించడంలో మీడియా తమ బాధ్యతను నిర్వర్తించాలని, గ్రామసభల ప్రాముఖ్యతను ప్రజలకు చేరవేయడం, ప్రజలను పాల్గొనడానికి ప్రోత్సహించడం మీడియా ధర్మమని, ఇక ముఖ్యంగా, గ్రామ అభివృద్ధి కోసం ముందుండాల్సిన మాజీ ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు కూడా ఈ గ్రామసభకు హాజరు కాకపోవడం తీవ్రంగా నిరాశ కలిగించే విషయమని, ప్రజలకు మార్గదర్శకులుగా ఉండాల్సిన వారు ఇలాంటి సమావేశాలకు దూరంగా ఉండటం సరైన పద్ధతి కాదు. భవిష్యత్తులో వారు బాధ్యతగా వ్యవహరించి గ్రామసభలకు హాజరై ప్రజల్లో చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందని, అందువల్ల భవిష్యత్తులో అధికారులు, మీడియా, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిసి సమన్వయంతో పనిచేసి గ్రామసభలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని యువ నాయకులు ఎం జీ రెడ్డి కోరారు.

## ఆర్టిఐ ద్వారా సమాచారం అడగడం తప్పా

### తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆర్.ఎన్.రవితేజ.

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 15**



బంగారుపాళ్యం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆర్టిఐ ద్వారా సమాచారాన్ని అడిగితే తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తన పట్ల దురుసుగా ప్రవర్తించారని మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆర్ ఎన్ రవితేజ బుధవారం పత్రిక ముఖంగా తెలియజేశారు.తాసిల్దార్ కార్యాలయ ఆధుని కీకరణ కోసం వినియోగిస్తున్న నిధుల వివరాలను ఆర్టిఐ ద్వారా అడిగితే ఇలా దురుసుగా ప్రవర్తిస్తున్నారని, న్యాయ శాస్త్రాన్ని అభ్యసించి మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా ఉన్న తనతోనే ఇంత దురుసుగా ప్రవర్తిస్తున్నారు అంటే సాధారణ ప్రజల పట్ల వీరి వ్యవహార శైలి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని విమర్శించారు. మండల మెజిస్ట్రేట్ స్థానంలో ఉన్న కార్యాలయ సిబ్బంది ప్రజల పట్ల భావంతో వ్యవహరించి ప్రజలకు మంచి చేయాలని తాసిల్దార్ ను కోరారు

## ఎమ్మెల్యే చొరవతో రింగురోడ్డు (తారు రోడ్డు) పనులు ప్రారంభం..



### - పంచాయితీ ప్రజల హర్షం.....

**పుత్తూరు: శ్రీ రంగరాజపురం: ఏప్రిల్ 15:**

పుత్తూరు మండలం సిరుగు రాజుపాలెం – తడుకు రింగు రోడ్డు(తార్ రోడ్డు) 5 కి.మీ ఎమ్మెల్యే చొరవతో పనులు బుధవారం ప్రారంభమైనది. ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య మాట్లాడుతూ, గత ఆరు నెలలుగా రింగ్ రోడ్డు గుంతలు ఏర్పడి, తుఫానుల కారణంగా కూడా రోడ్డు దెబ్బతిన్నది. కావున రెండు పంచాయతీ ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. రోడ్డు బాగు చేయాలని పిజిఆర్ఎస్ లో రోడ్డుపైన నిరసనలు పత్రికల వార్తలు ద్వారా రోడ్డు సమస్య రావడం జరిగింది. ప్రజలు కూడా నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. నిరంతరం ప్రజా సమస్యల గురించి అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం సేవ చేస్తున్నారు. రింగ్ రోడ్డు ఒక కోటి 30 లక్షల రూపాయలతో మంజూరు చేశారు. నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ తిరుపతి కలెక్టర్ గారితో,పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడి, రెండు పంచాయతీ ప్రజలకు రోడ్డు పనులు తక్షణమే చేసి, రోడ్డు సౌకర్యం కల్పించి ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ విషయమై తడుకు – సిరుగురాజుపాలెం పంచాయతీ ప్రజలు నగరి ఎమ్మెల్యే,తిరుపతి జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్లు గారికి హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞత తెలియజేశారు. వివిధ దినపత్రికలకు కూడా దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో తడుకు సింగల్ విండో అధ్యక్షుడు సి.కరుణ, మాజీ సర్పంచ్ కె.గంగాధరం, తడుకు మాజీ సర్పంచ్ పి.వెంకటేష్,తడుకు నీటి సంఘం అధ్యక్షులు ఎస్.చెంగలరాయులు,అత్తూరు రవి, పాడి బాబు,రమేష్,మారయ్య, కృష్ణ మూర్తి, మనోజ్ మరియు ఎగవ గూలూరు గ్రామస్తులు ఏ.రామ్మూర్తి టి.రవి,టి.మోహన్ బాబు,వై. తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ మీడియట్ ఫలితాల్లో శ్రీ వేమ విద్యార్థుల ప్రభంజనం.

**స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించిన శ్రీ వేమ విద్యార్థిని వి.శ్రీహాసిని.**

**శ్రీ వేమ విద్యార్థుల సంబరాలు.**

**ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ.**

**కష్టం విజయమై రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాం.**

**కరస్పాండెంట్ పి శ్రీనివాసులు రెడ్డి.**

స్వర్ణ సాగరం (నాయుడుపేట)ఏప్రిల్ 15.



రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో నాయుడుపేట పట్టణంలోని శ్రీ వేమ జూనియర్ కళాశాల విద్యార్థిని వి.శ్రీహాసిని స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించి ప్రభంజనం సృష్టించింది.అలాగే శ్రీ వేమ జూనియర్ కళాశాల లోని ఇంటర్మీడియట్ విద్యార్థులు 100 శాతం అత్యుత్తమ ఫలితాలు సాధించారు.దీనితో శ్రీ వేమ జూనియర్ కళాశాలలో పండగ వాతావరణం నెలకొంది.విద్యార్థులు స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ వేమ జూనియర్ కళాశాల డైరెక్టర్ పి శ్రీనివాసులు రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో కళాశాల డైరెక్టర్ పి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ 32ఏళ్ళుగా తమ కళాశాల విద్యార్థులు స్టాండర్డ్ ఫలితాలను సాధిస్తూ... చరిత్ర సృష్టిస్తున్నారని తెలియజేశారు.కళాశాల స్థాపించినప్పటి నుంచి 32 ఏళ్లుగా అనేక మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో రాణిస్తున్నారని తెలియజేశారు. అత్యుత్తమ శిక్షణకు,ఉన్నత ఫలితాలకు శ్రీ వేమ జూనియర్ కళాశాల ప్రత్యేక గుర్తింపు సాధించినట్లు తెలియజేశారు. క్రమశిక్షణతో,నూతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను అందించడం ద్వారా తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేశారు.బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంపీసీ గ్రూపులో 992 మార్కులతో శ్రీ హాసిని

స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు.అలాగే ఎంపీసీ గ్రూప్ లో బి. సాయి శ్రావణి 988,బి. శ్రేయ 988,బి. నేహశ్రీ 987,వి. శ్రీ హర్షిణీ 987,కె. జాహ్నవి 987,వై. కీర్తన 985,ఎ. వేణు 984,సిహెచ్. సుప్రియ 984,టి. ఆదిత్య 883, ఆర్.సిరి 981, టి. అక్షయ 981, పి. రేష్మ 981, ముని పుష్యంత్ 981,కె. అక్షయ 980,బి. తేష్ణి శ్రీ 978, పి మౌనిష్ 978, ఏ మూనిత నూజ 972, ఒ.హిమబిందు 972, వై హేమ తేజ 970, ఎన్. అఖిల 967, కే పద్మజ 967, ఎస్ నాగశ్రీ చరిత 966, బి రిషిత 950, షేక్ ముషీర్ 965, టి గురు శృతి 961, ఎస్వీఎల్ మౌనిక 960, ఎం మునిరాజా 958, పి గురు సుజన్ 965, జి మహిత 955, ఆర్ .సహాని 951, ఎస్ .కారుణ్య హాసిని 950, ఎస్ సంజు శ్రీ 950, పి. శశిధర్ రెడ్డి 950 మార్కులు సాధించినట్లు తెలియజేశారు.అలాగే బైపిసి లో పి. ఫ్రైజి 985 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించినట్లు తెలిపారు.షేక్. అజ్రా అంజు975, షేక్ ముని బా అంజుం961 మార్కులు సాధించారన్నారు. ఎం ఇ సి లో టి ఐశ్వర్య 931, టి భవ్య శ్రీ స్వాద్విక 885 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే సీఈసీ లో మునిగంగాధర్ 858 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఎంపీసీ గ్రూప్ లో ఓ. కేతన్ 464, కే వెంకట హర్షిత 464, ఎల్ లహరి 462, ఎం నవీన్ 462, ఎం రాకేష్ 462, ఎం రామ్ చరణ్ 460, డి హేమంత్ 459, బి అభిషేక్ 459, ఏ మేఘన 459, జి లోకేష్ 458, జి స్వప్న 457, ఎన్ వెంకట అనిరుద్ 457, ఎన్ తిరుమల 455, షేక్ అబ్దుల్ ని స్సార్ 455, ఏ లాస్య 454, ఎన్ నిరంజన్ 453, ఎక్కడలేవు జి రాజేశ్వరి 452, వి యశ్వంత్ రెడ్డి 452, ఆర్ పుష్పాంజలి 452, కే ప్రణవి 450, ఎ. కల్పన 449, సి చంద్ర లాస 447, టి లక్ష్మీ ప్రసన్న 446, రిషికా రాజ్ 445, ఆర్ చాందిని 445, షేక్ జాస్మిన్ 444, సి. యశస్విని 440, ఎన్ ఇందుప్రియ 439, ఎం వెంకట అఖిల 438, మీ తరుణ్ తేజ్ 436, ఆదిత్య భామ్మె434, ఏ స్నేహ 427, వి జోషిత 423, ఎం హేమంత్ 423, కే జితేంద్ర 421, షేక్. జువేరి య భాను 420, ఎస్ రూప 420 మార్కులు సాధించారని తెలియజేశారు అలాగే జూనియర్ ఇంటర్ బైపీసీలో ఎం చంద్రకళ 450, బి హరిప్రియ 448, సిహెచ్ నిఖిత 441, ఎం లక్ష్మి ప్రణవి 439, జి నాగ లాస్య 436, కె సుమ కావ్య 434, పి సంజన 426, పి వైష్ణవి 424, పి శృతి 418, మెర్లిన్ మోసెస్ 416, ఎం . ఉష్రా బాను408, పి లాస్య 402 మార్కులు సాధించారని తెలియజేశారు.సీఈసీ లో సిక్ సోఫియా 448, పి సూర్య 439, టి నవీన 408 మార్కులు సాధించారనితెలిపారు.ఎం ఇ సి లో షేక్. జాస్మిన్ 454 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించి ప్రభంజనం సృష్టించినట్లు తెలియజేశారు. తమ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి కృష్ణయ్య, అధ్యాపకులు సిహెచ్ కృష్ణయ్య, ఎల్ హరినాథ్, డి ముని చంద్రశేఖర్, డి వెంకటేశ్వరరావు, కే శ్రీనివాసులు,పి శివప్రసాద్, డి పెంచలయ్య, కళాశాల సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే క్రీడలకు పూర్వవైభవం..!

**-సూళ్లూరుపేటలో రూ.2.70 కోట్లతో ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం ఏర్పాటు..!**




స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 15.

రాష్ట్రంలో క్రీడలకు పూర్వవైభవం తీసుకురావడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని,అందులో భాగంగానే తిరుపతి జిల్లాను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పేర్కొన్నారనీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ అన్నారు..బుధవారం తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గానికి మంజూరైన రూ. 2.70 కోట్ల నిధులతో నిర్మించనున్న ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రానికి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ప్రత్యేకంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం యువత సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. నియోజకవర్గంలోని క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పించేందుకు ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**–పేట కేంద్రంలోని ప్రధాన వసతుల కల్పన..**

**అత్యాధునిక మల్టీపర్పస్ ఇండోర్ హాల్...!**

బ్యాడ్మింటన్ క్రీడాకారుల కోసం 2 వుడెన్ ఫ్లోరింగ్ కోర్టులు...!

బాక్సింగ్ రింక్,ఆధునిక జిమ్, బాస్కెట్ బాల్ కోర్ట్...!

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకి,మంత్రి లోకేష్ బాబుకి ఎమ్మెల్యే విజయ శ్రీ కృతజ్ఞతలు తెలిపారు.

# మైనార్టీ గురుకులానికి కలెక్టర్ అభినందన

**- ఒకేషనల్ కళాశాలలో 100శాతం ఏ గ్రేడ్ రావడంపై హర్షం**

**- అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 17మంది విద్యార్థులకు మెడల్స్, అచీవ్మెంట్ అవార్డ్స్**

**- వృత్తి కోర్సుల్లో విద్యార్థులు రాణించాలి**

**- కలెక్టర్ స్నేహ శబరీష్**

డోర్నకల్ స్వర్ణ సాగరం ఏప్రిల్ 15:



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మైనార్టీ గురుకుల ఒకేషనల్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచడంతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అభినందనలు తెలిపారు. ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో కళాశాల విద్యార్థులు100 శాతం "ఏ గ్రేడ్" సాధించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 17మంది విద్యార్థులకు బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మెడల్స్‌తో పాటు అచీవ్మెంట్ అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కళాశాలలో బోధిస్తున్న వృత్తి విద్య కోర్సుల గురించి ప్రిన్సిపల్ దాసరి స్వప్నను అడిగి తెలుసుకు న్నారు.భవిష్యత్తులో విద్యా ర్థుల పొందగలిగే ప్రయోజనాలను విద్యార్థుల ద్వారా తెలుసుకు న్నారు.విద్యార్థుల కృషి,ప్రిన్సిపల్ స్వప్న,అధ్యాపకుల మార్గ దర్శ కత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని కితా బిచ్చా రు.విద్యార్థులు వృత్తి కోర్సుల్లో నైపుణ్యాన్ని పెంపొం దించుకుని భవిష్యత్తులో మంచి అవకా శాలను సాధించా లన్నారు. క్రమశిక్షణ,పట్టుదలతో ముం దుకు సాగితే మరిన్ని విజయా లు సాధించగలరని సూచిం చారు.ప్రిన్సిపల్ దాసరి స్వప్న మాట్లాడుతూ.. రానున్న విద్యా సంవత్సరంలో మరింత అత్యుత్తమైన ఫలితాలతో పాటు విద్యార్థులకు ప్లేస్ మెంట్స్ అందించుటకు కృషి చేస్తామని ఆమె తెలిపారు.అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పొ,రెవెన్యూ అనిల్ కుమార్,జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బి.శ్రీనివాసరావు,కాలేజీ అకాడమీ కోఆర్డినేటర్ సరిత,డిప్యూటీ వార్డెన్ షహీన్,నజ్మా, ఎం.డి.ఇమాముద్దీన్,ఏం.డి అఖిల్లుళ్ల, ఎం.ఏ.వాజిద్,ఎస్.కె రజాలి,ఎం.డి. జాఫర్,ఎస్.డి.అహ్మద్,ఎస్.కె మహబూబ్, ఇక్బాల్,సత్తార్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతి... ఊరందూరులో సేవా కార్యక్రమాల వెల్లువ,

**చిట్టెం శ్రీకాంత్ ఆధ్వర్యంలో అన్నదానం**

**-- 200 మందికి భోజన ఏర్పాటు,**



స్వర్ణసాగరం- తొట్టంబేడు,

దివంగత మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఊరందూరు గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆయనను స్మరించుకున్నారు. గ్రామంలో పెళ్లి మండపం సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు.ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తండ్రి అయిన బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతిని పురస్కరించుకుని, టిడిపి సీనియర్ నాయకులు, కాంట్రాక్టర్ చిట్టెం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 200 మందికి అన్నదానం నిర్వహించి, గ్రామస్థులకు భోజన సదుపాయం కల్పించారు.బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రజాసేవను గుర్తు చేసుకుంటూ నాయకులు, అభిమానులు ఆయనకు నివాళులు అర్పించారు. సమాజ సేవలో ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, స్థానిక కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి ఎంజీఎం జూనియర్ కాలేజీలో మార్కుల ప్రభంజనం,

**ఇంటర్మీడియట్ ఫలితాల్లో అగ్రగామి ఫలితాలు**

**-- పలువురు విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు,**

స్వర్ణసాగరం- తొట్టంబేడు,




శ్రీకాళహస్తిలోని ఎంజీఎం జూనియర్ కాలేజ్ విద్యార్థులు నేడు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి సంస్థకు ఖ్యాతి తీసుకువచ్చారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో షేక్ హప్ ఫ్షా 470లో 466 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్‌తో పాటు స్టేట్ ర్యాంక్ సాధించింది. ఎం.ధరణి, కే.స్వాతి తలో 464 మార్కులతో ప్రతిభ చాటారు.జూనియర్ బైపీసీలో జి. అనుప్ డానియల్ 455లో 441 మార్కులు సాధించగా, వి. గాయత్రి, బి. నికిత తలో 439 మార్కులతో రాణించారు.

సీఈసీ విభాగంలో జీ. తనూజ 500లో 488 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించగా, వి. పద్మావతి, కే. జ్ఞానేంద్ర కుమార్ తలో 476 మార్కులు పొందారు.ఎంఈసీ విభాగంలో వెంకటాచలపతి 474 మార్కులు, మీనాక్షి 464 మార్కులతో మెరిశారు.ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సి. య శస్విని 1000లో 988 మా ర్కులతో అగ్రస్థానంలో నిలిచి ంది. బి. ఓజస్విని 986, ఎస్. సానియా 985 మార్కు లతో ప్రతిభ కనబరిచారు.సీనియర్ బైపీసీలో కె. జ్యోతి కుమార్ హాసిని ప్రియ, ఎం. సుమశ్రీ తలో 983 మార్కులు సాధిం చగా, ఏం. భవ్య శ్రీ 980 మార్కులతో రాణించారు. సీని యర్ సీఈసీలో జి. కిషోర్ 982 మార్కులు, వి. కామేష్ 966 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా ఎంజీఎం గ్రూ ప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ, ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పోటీ పరీక్షల్లో కూడా మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.అలాగే ఎంజీఎం విద్యాసంస్థలు డిజిటల్ బోధన విధానాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాయని పేర్కొంటూ, లెక్చరర్ల కృషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ వి.ఎస్. రత్నం, లెక్చరర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మే 7 నుంచి జొన్నవాడ బ్రహ్మోత్సవాలు..

కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 15::




ప్రముఖ పుణ్య క్షేత్రమైన జొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు వసతులు కల్పించాలని కోవూరుఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. బుధ వారం ఆలయం వద్ద బ్రహ్మోత్సవాల గోడ పత్రాల ఆవిష్కరణ కార్యక్రమం, బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్షాసమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మే 7 నుంచి 17 వరకూ జరిగే బ్రహ్మోత్సవాలకు అదనపు సీసీ కెమెరాలు, మహిళా భక్తులకోసం, మహిళా పోలీసులు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేకదృష్టి పెట్టాలన్నారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే సమయంలో లైఫ్ జాకెట్లు,విద్యుత్ శాఖ , వైద్యశాఖ ఎల్లవేలలా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, ఈవో అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి, సీఐ శ్రీనివాసరావు,ట్రస్టీలు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బొజ్జల వారిది స్ఫూర్తివంతమైన దార్శనికత,

జయంతి సందర్భంగా పూజలు, అన్నదానం -- మహిళలకు చీరల పంపిణీ,

యం. సుబ్బయ్య ప్రశంసలు



స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి,

గడచిన ఆరు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న స్వర్గీయ మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుటుంబం స్ఫూర్తివంతమైన దార్శనికతకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య పేర్కొన్నారు.బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 78వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని ఎనిమిదో వార్డు సాయిబాబా మందిరం వద్ద యం. సుబ్బయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళల చేతుల మీదుగా కేక్ కట్ చేసి, భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరలు అందజేసి, బొజ్జల కుటుంబంపై ఆశీస్సులు ఉండాలని కోరారు.ఈ సందర్భంగా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రజాసేవలను స్మరించుకుంటూ, సంక్షేమం మరియు అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన నాయకుడని కొనియాడారు. ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కూడా ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ఆదర్శ నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా. జి. దశరథాచారి, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, మందల రామ్మూర్తి, వెంకటరమణ, ప్రభాకర్ మొదలియార్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణం ప్రారంభం,

ఐటీ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభం --, క్రీడాకారులకు అభినందనలు



స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,

తిరుపతిలో నూతనంగా నిర్మించిన నందమూరి తారకరామారావు క్రీడా ప్రాంగణంను ఆంధ్రప్రదేశ్ ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను ఆయన అభినందించారు.క్రీడారంగంలో ఆంధ్రప్రదేశ్ అత్యున్నత స్థాయిలో నిలవాలని, ముఖ్యంగా యువత విద్యతో పాటు క్రీడలపైనా ఆసక్తి పెంపొందించుకోవాలని నారా లోకేష్ సూచించారు. క్రీడలు యువతను మంచి మార్గంలో నడిపించి ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తిరుపతి జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. స్వర్ణలత ఎం మలేషియాలో జరిగిన అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనగా, శ్రీకాళహస్తికి చెందిన ఉమా, పి. స్వప్న జూనియర్ నేషనల్ మరియు ఎస్వీ యూనివర్సిటీ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. దుష్మిత స్టేట్ లెవెల్ మరియు ఎస్వీ యూనివర్సిటీ స్థాయిలో రాణించగా, పద్మప్రియ ఎస్వీ యూనివర్సిటీ మరియు ఫెడరేషన్ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. రమ్య సీనియర్స్ నేషనల్ మరియు ఎస్వీ యూనివర్సిటీ పోటీల్లో ప్రతిభ కనబరిచారు.వీరందరినీ ఈ సందర్భంగా నారా లోకేష్ అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, జనరల్ సెక్రటరీ పి. బాలాజీ, స్కూల్ గేమ్స్ సెక్రటరీ కిషోర్ కుమార్, పీడీలు సురేంద్ర, నాగరాజు, క్రాంతి, మని, మనోజ్, అవినాష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాలకృష్ణారెడ్డి జయం తి సందర్భంగా గిరిజనులకు అన్నదానం,

భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం,

స్వర్ణసాగరం- తొట్టంబేడు,



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 78వ జయంతి సందర్భంగా మండలంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చిల్ల కూరు బాలసుబ్రమణ్యం, తంగేళ్లపాలెం సింగిల్ విండో బ్యాంకు చైర్మన్ భాస్కర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తొట్టంబేడు పంచాయతీ చంద్రబాబు నాయుడు ఎస్టీ కాలనీలో నివసిస్తున్న గిరిజనులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గోపాలకృష్ణారెడ్డి నాయకత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగిందని, ప్రస్తుతం ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి సాధిస్తున్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దశరథచారి, గాలి చలపతి నాయుడు, గాలి మురళి నాయుడు, మిన్నల్ రవి, ఉమేష్ రావు, కిషోర్, సుబ్బయ్య, కోట చంద్రశేఖర్, బి. వెంకటేశ్వర్లు, హరి, హేమభూషణ్, భూపాల్, చందు, కృష్ణయ్య, భార్గవ్ కుమార్, బాలాజీ, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ రాష్ట్ర నూతన కమిటీ లో రాష్ట్ర కార్యదర్శి గా డా, పూరిమిట్ల కుమారి చోటు.




స్వర్ణ సాగరం కె వి బి పురం:

తెలుగు దేశం పార్టీ నూతన కమిటీ నియామకాల్లో సామాజిక న్యాయం , మహిళా సాధికారత అత్యంత ప్రాధాన్యత లభించింది, పార్లమెంట్ లో మహిళా బిల్లు ప్రవేశ పెడుతున్న తరుణం లో మహిళ లకు చోటు కల్పించిన, చంద్రబాబు నాయుడు తన నిబద్ధత నుచ్చుకున్నారు, రాష్ట్రకమిటీ సభ్యులు లలో బీసీ యస్సీ, ఎస్టీ ఎక్కువ సంఖ్యలో కేటాయించడం జరిగింది. డా పూరిమిట్ల కుమారి తెలుగు దేశం పార్టీ సామాన్య కార్య కర్తగా గత 30 సంవత్సరాలుగా పార్టీ బలోపేత నానికి కృషీ చేసిన విదేయరాలుగా, ఫైర్ బ్రాండ్ గా జిల్లా రాష్ట్ర స్థాయిలో పార్టీ కోసం పేరు తెచ్చుకున్నారు, అనేక అవమానాలను,కష్టాలను, ఎదుర్కొని. వై ఎస్ ఆర్ ప్రభుత్వం, అరెస్టు చేసి జైలు శిక్ష అనుభవించి, ఆర్థిక ఇబ్బందులను, ఎదుర్కొని, మహిళ శక్తి కోసం అనేక పోరాటాలు, దళితులు అభివృద్ధికి కృషి, ఆదర్శ మహిళా ట్రస్టు ఏర్పాటు చేసి తన సొంత నిధులతో అనేక,పేద ప్రజలకు అనాథలకు, ఉచిత సేవలు చేసి,దయహృదయరాలుగా,పేరుపొంది.

తెలుగు దేశం పార్టీ అమలుచేసిన, ప్రతి ప్రోగ్రామ్ ను విజయవంతగా పనిచేసి, టీడీపీ పార్టీ లో అనేకసార్లు, ఉత్తమ కార్యకర్త గా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేతులు మీద ఎన్నో అవార్డులు పొందారు.పార్టీలో సామాన్య కార్యకర్త గా ప్రారంభం కావడం పార్టీ కి చేసిన సేవలను గుర్తించి అనేక పదవులు, మార్కెట్ కమిటీ, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు 2 పర్యాయాలు, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ గా, అనేక, మండలాలు , నియోజక వర్గల. ఎన్నికల పరిశీలకులుగా, రాష్ట్ర యస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా. బూత్ లెవెల్ పటిష్ట తకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, నారా చంద్రబాబు నాయుడు, మరియు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేత సన్మానం అందుకోవడం,నూతన కమిటీ లో కార్యదర్శి గా స్థానం కల్పించడం,నా కష్ట నీ గుర్తి నాకు రాష్ట్ర పార్టీ లో రాష్ట్ర కార్యదర్శి గా నియమించి నందుకు, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు కి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసులు కి, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మీ , నా హృదయ పూర్వక కృతజ్ఞతలు

# మొగిలి అర్చకులపై తప్పుడు ఫిర్యాదు చేసిన మంజునాథ్ నాయుడు పై వెంటనే చర్యలు తీసుకోవాలి






బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 15

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం మొగిలి గ్రామంలో వెలసిన శ్రీ కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి ఆలయ అర్చకులపై ఎండోమెంట్ అధికారులకు తప్పుడు ఫిర్యాదు చేసిన మొగిలి మంజునాథ నాయుడు పై వెంటనే చర్యలు తీసుకోవాలని పత్రిక ముఖంగా బుధవారం తెలిపారు.ఆలయ అర్చకులు భక్తుల నుండి గుడి లోపల చేసే పూజలతో అధిక వసూళ్లు చేస్తున్నారని మంజునాథ్ తప్పుడు ఫిర్యాదు చేశారని, గత ఎన్నో సంవత్సరాలుగా మొగిలి ఆలయాన్ని నమ్ముకుని పనిచేస్తున్న అర్చకులపై ఫిర్యాదు చేయడం సబబు కాదని మొగిలి ఆలయ భక్తుల నుండి కూడా ఇంతవరకు ఎటువంటి ఫిర్యాదులు ఆలయ ఈఓకు గాని, ఆలయ ధర్మకర్తకు కానీ అందలేదని మొగిలి ఆలయం ఎదుగుదలను చూసి ఓర్వలేని మంజునాథ్ నాయుడు ఇటువంటి ఆరోపణలు చేయడం పట్ల భగవంతుడు అతన్ని వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని గ్రామస్తులు తెలిపారు ఆలయానికి రావలసినటువంటి పంచాయతీ నిధులు కూడా 2014వ సంవత్సరంలో తన తల్లి పంచాయతీ సర్పంచ్ గా ఉన్న సమయంలో ఆలయ అభివృద్ధికి సహకరించకుండా తిరిగి ప్రభుత్వానికి అప్పచెప్పినట్లు, ఇటువంటి వారి వలన గుడికి చెడ్డ పేరు తప్ప ఏ ఒక్క మంచి పని చేయని వీరిని భగవంతుడు క్షమించాడని గ్రామస్తులు తెలిపారు తప్పుడు ఫిర్యాదులు తప్పుడు సంతకాలు చేయించిన మంజునాథ పట్ల ఈ దినం సమావేశానికి తప్పుడు సంతకాలు చేసిన 9 మంది రాకపోవడం శోచనీయంగా ఉందని వారు తెలిపారు. తప్పుడు ఫిర్యాదు చేసిన మంజునాథ్, ఇకపై అర్చకులు ఆలయంలో పూజలు నిర్వహించరాదని ఆలయ అధికారులకు తెలపడంతో, భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని తప్పుడు ఫిర్యాదును ఎటువంటి పరిస్థితుల్లో పట్టించుకోరాదని, వాస్తవాలను ఈరోజు తేల్చలేకపోయారని యధావిధిగా ఆలయ అర్చకులు పూజలు నిర్వహించాలని అందుకు మా అంగీకారం ఎప్పటికీ ఉంటుందని మొగిలి గ్రామస్తులు తెలిపారు అలాగే మొగిలి దేవరకొండ, మొగిలి కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి ఆలయానికి భక్తులతో మరింత అభివృద్ధికి మా వంతు ఎప్పటికీ కృషి చేస్తామని, మా పూర్వీకుల నుండి కూడా ఆలయ అభివృద్ధికి పాటుపడినట్లు మా వంతు మేము ఇకపై ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని మొగిలి గ్రామస్తులు పేర్కొన్నారు.కార్యకమంలో మొగిలి గ్రామస్తులు ఏకమై అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భావితరాలకు భరోసా ఇచ్చిన నాయకుడు గోపాలకృష్ణారెడ్డి,

జయంతి సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ -- వజ్రం కిషోర్ నివాళులు,

స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,




స్వర్గీయ మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి భావితరాలకు భరోసా ఇచ్చిన గొప్ప నాయకుడని తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ కొనియాడారు.బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా బుధవారం శ్రీకాళహస్తి బజారు వీధిలోని పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వజ్రం కిషోర్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోపాలకృష్ణారెడ్డి దూరదృష్టి గల దార్శనిక నాయకుడిగా శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసారని తెలిపారు. రాబోయే తరాలకు ఉపయోగపడేలా ప్రణాళికలు రూపొందించి, యువతకు ఆరోగ్యకరమైన వాతావరణం, నాణ్యమైన విద్య అందేలా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.అలాగే శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలతో ఆత్మీయ అనుబంధం కలిగి, వారి అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడిగా ఆయనను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా. జి. దశరథాచారి, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, గిరిజన సలహా మండలి సభ్యులు యం. సుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు, కోట చంద్రశేఖర్, మందల రామ్మూర్తి, వెంకటరమణ, ప్రభాకర్ మొదలియార్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



# కారా డైరెక్టర్ షాకింగ్ కామెంట్స్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కారా'. విఘ్నేష్ రాజా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో ధనుష్ 'కరసామి' అనే పత్తి రైతు పాత్రలో కనిపించబోతున్నారు. ఇందులో ధనుష్ సరసన 'ప్రేమలు' బ్యూటీ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఇందులో నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకోగా.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న డైరెక్టర్ మరిన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'నీ దగ్గర ఏదైనా ఆసక్తికరమైన కథ ఉండి, నాకు వినిపించాలనుకుంటే.. నేను వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒకవేళ నువ్వు నాతో కలిసి పనిచేయాలనుకుంటే, మనం ఒప్పందం కుదుర్చుకుని వెంటనే నిర్మాణాన్ని ప్రారంభిద్దాం అని ధనుష్ ఒకసారి నాతో అన్నారు. తర్వాత 2024లో ఈ సినిమా కథ నేను ఆయనకు వినిపించాను. మేము 2025లోనే చిత్రీకరణ స్టార్ట్ చేసినప్పటికీ కథా రచన (స్క్రిప్ట్) కోసం మాత్రం చాలా సమయం తీసుకున్నాము. దాదాపు 9 నెలల సమయం పట్టింది. అంతే కాకుండా స్క్రిప్ట్ పని పూర్తిగా కంప్లీట్ అయ్యేవరకు అగ్రిమెంట్ చేసుకోకూడదు అని ముందుగానే మేము నిర్ణయించుకున్నాము. ఎందుకంటే ఈ రోజుల్లో, ప్రేక్షకులను మెప్పించడానికి కేవలం ఒక మంచి సినిమా తీస్తే సరిపోదు. మనం వారి అంచనాలను మించిపోయేలా రాణించాల్సి ఉంటుంది.. పూర్తిగా ఈ కథ పనులు పూర్తయ్యాకే దీనిపై అగ్రిమెంట్ చేసుకున్నాము' అని చెప్పుకొచ్చారు.




# శ్రీనివాస మంగాపురం టీజర్ అప్‌డేట్

సూపర్ స్టార్ కృష్ణ ఫ్యామిలీ నుంచి మూడో తరంగా ఇండస్ట్రీ ఎంట్రీకి సిద్ధం అయ్యాడు దివంగత రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని. 'శ్రీనివాస మంగాపురం' అనే క్రేజీ టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి లేటెస్ట్‌గా సాలిడ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఇందులో నుంచి టీజర్ రాబోతుందని తెలుపుతూ.. 'నిష్కల్మషత్వంలో పాతుకుపోయిన రెండు హృదయాలు.. తీవ్రతతో నిండిన ఒక గాథ.. శ్రీనివాస మంగాపురం టీజర్ రేపు సాయంత్రం 6 గంటలకు విడుదల కాబోతున్నది.. ఆ ప్రపంచం ఆవిష్కృతమవడాన్ని వీక్షించడానికి సిద్ధంగా ఉండండి' అంటూ ఓ క్యూట్ పోస్టర్‌ను షేర్ చేశారు. ప్రజెంట్ ఈ పోస్టర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. కాగా.. 'ఆర్‌ఎక్స్ 100', 'మంగళవారం' వంటి సెన్సేషనల్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న కల్ట్ డైరెక్టర్ అజయ్ భూపతి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. చందమామ కథలు వంటి వైవిధ్యమైన చిత్రాలను నిర్మించిన బ్యానర్‌పై ప్రఖ్యాత నిర్మాత అశ్వనీదత్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు.?ఈ సినిమా ద్వారా బాలీవుడ్ బ్యూటీ రవీనా టాండన్ కూతురు రాషా తడాని టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. ఇప్పటికే ఇందులో నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

# యాక్షన్ డ్రామాతో రాబోతున్న రాశీ ఖన్నా

యంగ్ హీరోయిన్ రాశీ ఖన్నా తన కెరీర్‌లో ఒక గట్టి హిట్ కోసం ఎదురుచూస్తోంది. వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ఆమెకు అదృష్టం అంతగా కలిసి రావడం లేదు. చివరగా హిందీలో 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రంతో హిట్ కొట్టి ఈ భామకు.. తెలుగులో భారీ అంచనాల మధ్య వచ్చిన తెలుసు కదా, ఉస్తాద్ భగత్ సింగ్ వంటి చిత్రాలు ప్రేక్షకులను పూర్తిస్థాయిలో మెప్పించలేకపోవడంతో, ఇప్పుడు ఆమె తన ఆశలన్నీ ఓటీటీపైనే పెట్టుకుంది. రాశీ ఖన్నా తన తదుపరి ప్రాజెక్ట్‌ను ఒక విభిన్నమైన మ్యూజికల్ యాక్షన్ డ్రామాగా ఎంచుకుంది. 'లుఖ్ఖే' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ క్రేజీ సిరీస్‌లో పాపులర్ ర్యాపర్ కింగ్ హీరోగా పరిచయం అవుతున్నారు. హిమాంక్ గౌర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సిరీస్‌లో పాలక్ తివారి, శివాంకిత్, లక్ష్య వీర్ శరణ్ ముఖ్య పాత్రలో కనిపించబోతున్నారు. పంజాబ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో రాశీ ఖన్నా లుక్ పర్ఫార్మెన్స్ చాలా కొత్తగా ఉండబోతున్నాయని సమాచారం. పంజాబ్‌లోని ర్యాప్ మ్యూజిక్ కల్చర్, దాని వెనుక ఉన్న డ్రగ్ సిండికేట్, పగ – ప్రతీకారాల నేపథ్యంలో ఈ సిరీస్ సాగుతుంది. సంగీత ప్రపంచంలోని చీకటి కోణాలను చూపిస్తూనే, పక్కా యాక్షన్ ఎలిమెంట్స్‌తో దీన్ని రూపొందించారట మేకర్స్. సినిమాల్లో ఆశించిన సక్సెస్ రాకపోయినా, ఈ డిజిటల్ సిరీస్ ద్వారా తన సత్తా చాటాలని రాశీ ఖన్నా గట్టి పట్టుదలతో ఉంది. ఇక ఈ భారీ వెబ్ సిరీస్ డైరెక్ట్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్‌లో మే 8 నుంచి స్ట్రీమింగ్ కానుంది. కింగ్ మార్క్ మ్యూజిక్, రాశీ ఖన్నా గ్లామర్, యాక్షన్ కలగలిసిన ఈ సిరీస్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని మేకర్స్ నమ్ముతున్నారు. వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న రాశీ ఖన్నాకు 'లుఖ్ఖే' అయినా మంచి హిట్ ఇస్తుందని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# రుక్మిణి ప్లేస్‌లో మరో యంగ్ క్రేజియస్ట్ బ్యూటీ!



విభిన్న కథలతో కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో కూడా తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుని ప్రస్తుతం స్టార్ హీరోగా దూసుకుపోతున్నాడు ధనుష్. ఆయన గ్యాప్ ఇవ్వకుండా బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులు అనౌన్స్ చేస్తూ బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తున్నాడు. అలాగే ప్రస్తుతం ఈ హీరో తన 56వ చిత్రంపై కూడా ఫోకస్ పెట్టినట్లు టాక్. తమిళ దర్శకుడు తమిళరసన్ పచ్చముత్తు ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నాడని తెలుస్తుండగా.. ఇందులో ఫీ మేల్ లీడ్ కోసం రుక్మిణి వసంత్‌ను ఓకే చేసినట్లు టాక్ వచ్చిన విషయం తెలిసిందే. 'కాంతార', 'ఏస్', 'మదరాసి' వంటి చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ రుక్మిణి వసంత్ ప్రస్తుతం చేతులో వరుస ప్రాజెక్టులు పెట్టుకుని బిజీ అయిపోయింది. ఈ క్రమంలోనే ధనుష్ 56వ చిత్రానికి గాను డేట్ సమస్యల కారణంగా ఈ మూవీ నుంచి రుక్మిణిని తప్పించినట్లు టాక్. అలాగే ధనుష్ సరసన హీరోయిన్‌గా సారా అర్జున్‌ను లైన్‌లో పెట్టారట మేకర్స్. టాక్స్ ఫైనల్ అయితే.. దీనిపై త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ అవకాశం ఉన్నట్లు కోలీవుడ్ వర్గాల నుంచి సమాచారం.



# ప్లీజ్ ఒక్క చాన్స్ ఇవ్వండి!

తెలుగులో మెంటల్ మదిలో, చిత్రలహరి వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నివేదా పేతురాజ్ ఇప్పుడు మళ్లీ వార్తల్లో నిలిచింది. ఒకప్పుడు వరుస అవకాశాలతో బిజీగా ఉన్న ఈ నటి, తన వ్యక్తిగత కారణాల వల్ల సినిమాలకు కాస్త విరామం ఇచ్చింది. అయితే, ఇప్పుడు ఆమె మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నివేదా తన కెరీర్ జోరుగా సాగుతున్న సమయంలోనే బిజినెస్ మెన్ రజిత్ ఇబ్రాన్‌తో ప్రేమలో పడింది. అతనితో జీవితాన్ని పంచుకోవాలని నిర్ణయించుకున్న ఆమె, 2023లో సినిమాలకు దూరం అయింది. అంతేకాకుండా తన ప్రియుడితో క్లోజ్‌గా దిగిన ఫొటోలను షేర్ చేస్తూ.. కాబోయే భర్తను పరిచయం చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇక పెళ్లి బంధంతో ఒక్కటికాబోతున్నట్లు కూడా హింట్ ఇచ్చేసింది. దీంతో అంతా పెళ్లి చేసుకుని సెటిల్ అయిపోతుందని భావించారు. ఈక్రమంలోనే.. విధి వైపరీత్యం వల్ల వీరిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి విడిపోయారు. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుండి ప్రియుడితో ఉన్న ఫోటోలన్నీ తొలగించి బ్రేకప్‌పై అందరికీ హింట్ ఇచ్చేసింది. తాజాగా రజిత్ మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకోవడంతో, నివేదా తన గతాన్ని వదిలేసి మళ్లీ కెరీర్ మీద దృష్టి పెట్టిందట. ప్రస్తుతం నివేదా మళ్లీ వెండితెరపై మెరవాలని ఆరాటపడుతోంది. ఇందులో భాగంగా ఆమె టాలీవుడ్‌లోని పాత మేకర్స్‌ను, దర్శకులను సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది.

